VASANTH KUMAR
Director
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K, U.S.A., New Zealand)
QUALITY SERVICE SINCE 1997
AAERI MEMBER QEAC No. E334
1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
:91(40) 27628104, 27674007
:victoria.ashoknagar@gmail.com
://www.victoriaoverseas.com

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 300, పేజీలు - 08

ఆదివారం, ఫిబ్రవరి 11, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలు
# తీర్చడమే మా లక్ష్యం

### - రూ2.75 లక్షల కోట్లతో తెలంగాణ బడ్జెట్

- అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి
- ప్రజల కోసం ఎన్ని కష్టాలనైనా ఓర్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధమని వెల్లడి
- ధనిక రాష్ట్రంలోనూ ప్రజల కష్టాలకు గత ప్రభుత్వమే కారణమని విసుర్లు



**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రూ.2,75,891 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు కాగా మూలధన వ్యయం రూ.29,669 కోట్లుగా పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలుకు రూ. 53,196 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు. రైతుల రుణమాఫీపై కీలక ప్రకటన చేశారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామని భట్టి తన ప్రసంగంలో స్పష్టం చేసారు.**



**కేటాయింపులు ఇలా..**
- ఆరు గ్యారెంటీల అమలు రూ.53,196 కోట్లు
- ఐటీ శాఖ రూ.774 కోట్లు
- పంచాయతీరాజ్ శాఖ రూ.40080 కోట్లు
- పురపాలక శాఖ రూ.11,692 కోట్లు
- వ్యవసాయ శాఖ రూ.19,746 కోట్లు
- ఎస్సీ, ఎస్టీ గురుకుల భవనాలు రూ.1250 కోట్లు
- గృహ నిర్మాణం రూ.7740 కోట్లు
- నీటి పారుదల శాఖ రూ.28024 కోట్లు
- బీసీ సంక్షేమం రూ. 8,000 కోట్లు.

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ఆర్థిక మంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టీ విక్రమార్క వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరానికి 2 లక్షల 75 వేల 891 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను శాసనసభలో ప్రవేశపెట్టారు. ఇందులో రెవెన్యూ వ్యయం 2 లక్షల 11 వందల 78 కోట్ల రూపాయలు కాగా, 29 వేల 669 కోట్ల రూపాయలను మూలధన వ్యయంగా ప్రతిపాదించారు. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి 2లక్షల 24వేల 625 కోట్ల రూపాయలుగా మొత్తం అంచనా వ్యయాన్ని సవరించినట్లు ప్రకటించారు. ఈ మేరకు 9వేల 31కోట్ల రూపాయలను రెవెన్యూ ఖాతాలో మిగులు గాను పేర్కొన్న ఆర్థిక మంత్రి 33వేల 786కోట్ల రూపాయలను ద్రవ్యలోటుగా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెట్టిన తర్వాత రాష్ట్రంలో పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశపెడతామన్నారు. దుబారా వ్యయాన్ని తమ ప్రభుత్వం గణనీయంగా తగ్గిస్తుందని, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా ప్రభుత్వ విధానాలు ఉంటాయని, ఆ మేరకు బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. వాస్తవ రాబడులను అంచనా వేసి అందుకు అనుగుణంగానే పథకాలకు చిత్తశుద్ధితో కేటాయింపులు చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని హామి ఇచ్చారు. ఇందుకోసం 1 కోటి 29 లక్షల దరఖాస్తులు అందాయన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం అమలు చేసిన అనంతరం ఆర్టిసీకి అవసరమైన నిధులను అదనంగా మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం వంటి హామీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఈ పథకాల అమలుకు బడ్జెట్ లో 53 వేల 196 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. ఈ కేటాయింపు ప్రాథమిక అంచనా అని అవసరమైన పూర్తి నిధులను తిరిగి కేటాయిస్తామని చెప్పారు. పారిశ్రామిక రంగానికి 2 వేల 543 కోట్ల రూపాయల అంచనా వ్యయాన్ని మంత్రి ప్రతిపాదించారు.ఐటి సేవల రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను తగిన రీతిలో వినియోగించుకుంటామని చెబుతూ 774 కోట్ల రూపాయలను కేటాయించారు.పంచాయితీ రాజ్, 6లో

---

## రైతు బంధు
# నిబంధనల్లో మార్పు

**- నిజమైన అర్హులకే రైతు భరోసా**

- రైతు బంధుపై బడ్జెట్‌లో కీలక ప్రకటన
- నిబంధనల్లో మార్పు, నిజమైన అర్హులకే సాయం
- పథకాన్ని పున:సమీక్ష చేస్తామని ప్రకటించిన మంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. నిజమైన అర్హులకే రైతు బంధు ఇస్తామని శాసనసభ వేదికగా స్పష్టం చేసింది. శనివారం (ఫిబ్రవరి 10) తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 'రైతు భరోసా' ప్రకటనపై కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వం ప్రారంభించిన రైతు బంధు పథకం కింద అసలు రైతుల కంటే పెట్టుబడిదారులు, అనర్హులే ఎక్కువ లాభం పొందారని మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సాగు చేయని, సాగు చేయడానికి పనికిరాని కొండలు, గుట్టలు.. ఆఖరికి రోడ్లు ఉన్న స్థలానికి కూడా రైతుబంధు సాయం 6లో

---

## జగనన్న పులి కాదు.. పిల్లి

- పాడేరులో కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ
- టీడీపీ, వైసీపీపై వైఎస్ షర్మిల విమర్శలు
- పాడేరు కాంగ్రెస్ అభ్యర్థి పేరు ప్రకటన



**గుంటూరు (ప్రశ్న న్యూస్)** ఏపీ పీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల మంచి దూకుడు మీద ఉన్నారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జిల్లాల పర్యటనలతో బిజీగా ఉన్నారు షర్మిల. తాజాగా రాజన్న రచ్చబండ, బహిరంగ సభలతో హస్తం 6లో

---

## జీవితఖైదు అంటే జీవితాంతం జైలేనా.?

**- సుప్రీంకోర్టులో పిటిషన్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** జీవిత ఖైదు శిక్షకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే జీవిత ఖైదు లేదా యావజ్జీవ కారాగార శిక్ష అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా చనిపోయేవరకు జైలులోనే ఉండాలా లేదా క్రిమినల్ ప్రొసీజరల్ కోడ్-సీఆర్పీసీ సెక్షన్ 432 కింద ఆ శిక్షను రద్దు చేయడం గానీ రద్దు చేయడం గానీ చేయవచ్చా, ఆ శిక్షపై రెమిషన్ ఇవ్వవచ్చా అనే విషయంపై స్పష్టత కోరుతూ జీవిత ఖైదు శిక్ష పడిన చంద్రకాంత్ ఝా అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే 6లో

---

## నిరవధికంగా వాయిదాపడిన పార్లమెంటు ఉభయ సభలు

**- ప్రధాని మోదీ కీలక ప్రసంగం**

- లోక్ సభలో అయోధ్య రామ మందిరం తీర్మానంపై చర్చ
- గత పదేళ్లలో భారత్ లో ఉత్పాదకత పెరిగిందన్న మోదీ
- రాబోయే 25 ఏళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని వెల్లడి

6లో



---

## ఖర్చయిపోతున్న వైసీపీ కొత్త సమన్వయకర్తలు

**- ఖర్చులు తట్టుకోలేక చేతులెత్తేస్తున్నారా.?**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థుల కష్టాలు అన్నీఇన్నీ కావు. ఇప్పటికే వైఎస్ జగన్ ఆరు జాబితాలు విడుదల చేశారు. 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు నియోజకవర్గాలకు ఈ నెలాఖరులోగా పోటీ చేసే అభ్యర్థుల జాబితా విడుదల చేసే పనిలో ఉన్నారు. మొదటి జాబితా జనవరిలోనే ప్రకటించారు. తరువాత రెండు, మూడు, నాలుగు, ఐదు, ఆరు జాబితాలు విడుదల చేశారు. మొత్తం 82 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. రేపో, మాపో ఏడో జాబితా కూడా రానున్నట్లు వార్తలు వస్తున్నాయి. అభ్యర్థిత్వాలు ఖరారైన వారంతా కొత్త నియోజకవర్గాలకు వెళ్లి ఒకటి నుంచి ప్రారంభిస్తున్నారు. నియోజకవర్గం మొత్తం ఫ్లెక్సీలు వేసుకోవడానికే లక్షలు ఖర్చవుతున్నాయి. ఇక పరిచయ కార్యక్రమాల నుంచి నగదుతో పని పడుతోంది.

**అభ్యర్థుల నుంచి భారీగా ఆశిస్తున్న స్థానిక క్యాడర్**

అధికార పార్టీ అభ్యర్థులకు అసంతృప్త క్యాడర్ ప్యాకేజీ భారంగా మారింది. ఎమ్మెల్యేల స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చిన నియోజకవర్గాల్లో ఈ ప్యాకేజీ భారం మరీ ఘోరంగా ఉంది. ఎమ్మెల్యే ముఖ్య అనుచరులను తమవైపు తిప్పుకోవడానికి భారీగానే డబ్బులు పంచాల్సి వస్తోందని సమాచారం. ఇక వైసీపీ ప్రభుత్వంలో వార్డు మెంబర్ నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్‌ల వరకూ ఈ ఐదేళ్లు పైసా సంపాదన లేకుండా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వారంతా మాకేంటి అని నియోజకవర్గానికి వచ్చిన కొత్త అభ్యర్థిని ప్రశ్నిస్తున్నారని అంటున్నారు. వారికి ఎంతో కొంత 6లో

---

## గ్రేటర్ కార్పొరేటర్లకు అండగా బీఆర్ఎస్

**- ప్రభుత్వంపై పోరాడదామని కేటీఆర్ భరోసా**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాజకీయ దురుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. జీహెచ్ఎంసీ పరిధిలోని పార్టీ కార్పొరేటర్లతో తెలంగాణ భవన్‌లో సమావేశం అయ్యారు. 60 రోజుల కాంగ్రెస్ పార్టీ పరిపాలన అయోమయంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలలో ఉన్న 13 కార్యక్రమాలతో పాటు ఇచ్చిన, 420 హామీలకు అమలుకు 57 వేల కోట్లు మాత్రమే బడ్జెట్ లో కేటాయించిందని మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న మహిళా సోదరీమణులకు ఇవ్వాల్సిన మొత్తమే 50వేల కోట్ల పైన అవుతుందన్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరాలని బెదిరింపులు వస్తున్నాయన్న ప్రచారం జరుగుతున్న సమయంలో వారికి ధైర్యం ఇవ్వడానికి కేటీఆర్ ఈ సమావేశం ఏర్పాటు చేశారు.

**రూ. 57 వేల కోట్లతో హామీలన్నీ అమలు చేయగలరా.?**

రైతుబంధు, ఆసరా, రుణమాఫీ వంటి పథకాల అమలకు ఎక్కడి నుంచి నిధులు తెస్తారో బడ్జెట్లో చెప్పలేదని కేటీఆర్ విమర్శించారు. ఫార్మాసిటీ, మెట్రో విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులను రద్దు చేయడం వలన రాష్ట్ర అభివృద్ధి కూడా దెబ్బతినే అవకాశం ఉందన్నారు. అభివృద్ధి దెబ్బతింటే, రాష్ట్రానికి రాబడి, రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉన్నదని అభివృద్ధి 6లో

---

## రైతులకు "మొండి చెయ్యే"

**- బడ్జెట్ పై హరీష్ రావు కీలక వ్యాఖ్యలు**

- చెప్పింది చాంతాడంత, బడ్జెట్ లో చెంచాడంత
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాకతప్పదు
- ఎన్నికల ప్రచారంలో చెప్పింది ఒకటి, చేస్తున్నది మరొకటి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో రైతులకు చాంతాడంత చేస్తామని చెప్పారు, బడ్జెట్‌లో మాత్రం చెంచాడంత కూడా పెట్టలేదని ఎద్దేవా చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు. రైతులకు మొండి చెయ్యి చూపించారని మండిపడ్డారు. రైతు భరోసా, 6 గ్యారంటీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులే చేయలేదని, ఇక ఎలా అమలు చేస్తారని హరీష్ రావు ప్రశ్నించారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేస్తోందని హరీష్ రావు అన్నారు. ఇప్పటికే 37 రోజులు పూర్తయ్యాయని, కేటాయింపులే లేకుండా హామీలు ఎలా అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. శనివారం (ఫిబ్రవరి 10) తెలంగాణ అసెంబ్లీలో 6లో

---

## గెలుపే లక్ష్యంగా మూడంచెల వ్యూహం

- ఉభయ గోదావరి జిల్లాల పర్యటనకు పవన్ కళ్యాణ్
- షెడ్యూల్ ఖరారు చేసిన జనసేన ప్రచార కమిటీ
- మూడు దశల్లో సాగనున్న జనసేనాని పర్యటనలు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో 2024 శాసనసభ ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే సిద్ధమంటూ సీఎం వైఎస్ జగన్.. రా కదలిరా అంటూ టీడీపీ అధినేత చంద్రబాబు ఎన్నికల ప్రచారాలు ప్రారంభించారు. టీడీపీ నుంచి నారా లోకేష్ కూడా త్వరలోనే రంగంలోకి దూకనున్నారు. అటు కాంగ్రెస్ తరుపున వైఎస్ షర్మిల రాష్ట్రాన్ని 6లో

---

## 6 గ్యారంటీల అమలు సాధ్యం కాదు

**- వేటికీ నిధులు సరిపోవన్న కిషన్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర బడ్జెట్ అంకెల, మాటల గారడీనే అని విమర్శించారు. గత ప్రభుత్వాన్ని తిట్టడానికే ఎక్కువ పేజీలు కేటాయించారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై బడ్జెట్‌లో ఏమీ చెప్పలేదని ఆరోపించారు. వ్యవసాయానికి రూ.19,746 కోట్లు మాత్రమే కేటాయించారని, రైతు భరోసా, రుణమాఫీ, 6లో

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత.



**వాజేడు (ప్రశ్న న్యూస్)** వాజేడు మండలంలోని పెనుగోలు గుట్టలపై ఉన్న పేద ఆదివాసి గిరిజనులకు పెనుగోలు కాలనీ లో నివాసం ఉంటున్న కుటుంబాలకు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కిచెన్ కిట్స్ రగ్గులు దోమతెరలు హైజిన్ కిట్స్ ను పంపిణీ చేశారు. ములుగు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అల్లం అప్పయ్య. ఎంసీ నెంబర్ పసుపులేటి సతీష్. జిల్లా చైర్మన్ అప్పయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు మారుమూల ప్రాంతాలకు విస్తరింపజేసి మరిన్ని సేవ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరూ రెడ్ క్రాస్ అందించిన వస్తువులను ఉపయోగించుకోవాలని తెలిపారు. మొత్తం 52కుటుంబాలకు కిచెన్ కిట్స్ హైజిన్ కిట్స్ రగ్గులు దోమతెరలను రెడ్ క్రాస్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

## పేదవారి కళ్ళలో ఆనందమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా

### మంథని ఎంపీపీ కొండా శంకర్



**మంథని( ప్రశ్న న్యూస్ )** ప్రజా ప్రభుత్వంలో ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ కొండా శంకర్ పేర్కొన్నారు.శనివారం చిల్లపల్లి గ్రామపంచాయతీలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ గ్రామసభ లో ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలతో మమేకమై గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు ఏడో తేదీ నుండి 15వ తేదీ వరకు రోజువారి కార్యక్రమాలు సక్రమంగా జరిగేలా స్పెషల్ ఆఫీసర్ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని గ్రామాల్లో తాగునీటి సమస్య సానిటేషన్ అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులు ముఖ్యంగా ఉండి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని గ్రామాలను అభివృద్ధి దిశలో తీసుకురావాలని ఆయన తెలిపారు. అనంతరం ఎంపీపీ కొండ శంకర్ రిని స్థానిక ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి- రాజయ్య సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రవి, ఎంపీఓ అరిఫ్,డాక్టర్,సృజన్, పంచాయితీ కార్యదర్శి ఝాన్సీ,ఎంపీటీసీ గుమ్మడి సత్యవతి - రాజయ్య,, కాంగ్రెస్ నాయకులు ఉదరి లచ్చన్న,ఏఎన్ఎం ,ఆశ వర్కర్లు అంగన్ వాడీ టీచర్లు ప్రజలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర శాసనమండలిలో

# బడ్జెట్ ప్రవేశపెట్టిన

### ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని( ప్రశ్న న్యూస్)** శాసనమండలిలో బడ్జెట్ ను ప్రవేశపెట్టడానికి రాష్ట్ర శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి బడ్జెట్ పత్రాలు అందజేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కఈ కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ హరిత, అసెంబ్లీ కార్యదర్శి నరసింహచార్యులు, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాలుగోన్నారు.



# మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లతో తెలంగాణ భవన్ లో జరిగిన సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన సమావేశంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు.ఈ సమావేశానికి మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్అలీ,ఎమ్మెల్యేలు పద్మారావు గౌడ్,కేపీ వివేకానంద,మాగంటి గోపీనాథ్, బండారు లక్ష్మారెడ్డి,కాలేరు వెంకటేష్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గాంధీ వెంట కార్పొరేటర్లు హమీద్ పటేల్, దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు,ఉప్పలపాటి శ్రీకాంత్, మాధవరం రోజాదేవి రంగరావు, మంజుల రఘునాథ్ రెడ్డి,సింధు ఆదర్శ్ రెడ్డి ఉన్నారు.

# మార్కులు తక్కువ వచ్చాయని మనస్థాపంతో విద్యార్థి ఆత్మహత్య

### - మాదాపూర్ నారాయణ కాలేజీలో ఘటన



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** జేఈఈ మెయిన్స్ పరీక్షలో మార్కులు తక్కువగా వచ్చాయని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. మాదాపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,మాదాపూర్ పీఎస్ పరిధిలోని చంద్ర నాయక్ తాండలోనీ నారాయణ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాళహస్తికి చెందిన తొన్నేటి వినయ్ (17) ఐఐటి లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుంటున్నాడు.గత నెల 27వ తేదీన జేఈఈ మెయిన్స్ పరీక్ష రాశాడు.ఇటీవల జేఈఈ మెయిన్స్ ఫలితాలు విడుదల కావడంతో మార్కులను చూసుకున్నాడు.తక్కువ మార్కులు వచ్చాయని మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 11:00 గంటల సమయంలో రూం నెంబర్ 403 లో సీలింగ్ ఫ్యాన్ కి ఫ్యాంట్ సహాయంతో ఉరి వేసుకొని వ్రేలాడుతుండగా, ప్రక్క రూమ్ లో ఉన్న మిగతా విద్యార్థులు గమనించి ప్రిన్సిపల్ కి సమాచారం ఇచ్చారు.లోపలి నుండి గడియపెట్టి ఉండగా,డోర్ ని ట్రిక్ చేసి ఫ్యాన్ కి వెలడుతున్న విద్యార్థిని క్రిందకి దించి, చికిత్స నిమిత్తము మెడికవర్ ఆసుపత్రికి తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరీక్షించి చనిపోయినట్టుగా నిర్ధారించినట్లు తెలిపారు.పోస్టుమార్టం కొరకు ఉస్మానియా ఆసుపత్రి మార్చురికీ తరలించి మృతుడి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి తదుపరి చర్య కొరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చేవెళ్లకు తరలిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ మహిళా దళం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నాడు చేవెళ్ల పార్లమెంట్ మహిళా రివ్యూ మీటింగ్కు శేరిలింగంపల్లి మహిళ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. నల్లగండ్ల గ్రామం నుంచి బస్సులో బయలుదేరిన కార్యకర్తలను జెండా ఊపి కార్యక్రమాన్ని జగదీశ్వర్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మహిళలకు పెద్దపీట వేస్తుందని, మంత్రివర్గంలో కూడా వారికి సముచిత స్థానం కల్పించిందని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్నిరానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పని చేసి విజయఢంకా మోగించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. చేవెళ్ల పార్లమెంట్ మహిళా సమావేశానికి కదిలిన శేరిలింగంపల్లి మహిళ నాయకులు, కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండాను చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నియోజకవర్గ నాయకులు ,డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పీఎంపి వైద్యుల సంఘం క్యాలండర్ అవిష్కరణ

### - సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

### రాష్ట్ర సంఘం అధ్యక్షుడు కన్న శ్రీనివాస్




**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** సిటీ న్యూరో కేర్ మెడికేర్ హాస్పిటల్ మియాపూర్ లో ఆర్.ఎం.పి, పీఎంపి వైద్యుల సంఘం క్యాలండర్ ను శనివారం నాడు న్యూరో ఫిజీషియన్ డాక్టర్ సాయి దీపక్, న్యూరో సర్జన్ డాక్టర్ అనిల్ చేతుల మీదుగా న్యూరో సిటీ కేర్ సీఈఓ దినేష్ గౌడ్ కలిసి నూతన సంవత్సర క్యాలండర్ ను ఆర్.ఎం.పి, పి.ఎం.పి రాష్ట్ర అధ్యక్షులు కన్న శ్రీనివాస్ అధ్వర్యంలో అవిష్కరించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డాక్టర్ ఎ.రమేశ్ వ్యవహరించగా అర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు ఎదుర్కుంటున్న సమస్యలపై వివరిస్తూ వాటి పరిష్కారంలో సంఘం సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్షులు కమిటీ విభాగం చేస్తున్న కృషిని వివరించారు. రాబోయే రోజుల్లో యువ డాక్టర్లు సంఘటితమై పని చేయాలన్నారు. సిటీ న్యూరో కేర్ మెడికేర్ హాస్పిటల్ డాక్టర్లు మాట్లాడుతూ హాస్పిటల్ లో వైద్య సేవలు మానవతా విలువలతో కలిగి రోగులకి అందుబాటులో ఉండే విధంగా ఛార్జ్ చేయడం జరుగుతుందని ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్ల సూచనలతో సహకారం కూడ మా హాస్పిటల్ కి ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కన్న శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఆర్ఎంపి, పిఎంపి వైద్యుల సేవలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల వరకే తప్పా చేతల్లో చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మన సమస్యలను వైద్య, అరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్వర్యంలో ఒక సభను ఏర్పాటు చేసి మన సమస్యలను పరిష్కరించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో అర్ఎంపి, పిఎంపి వైద్యులు మదనచారి, మనోహర్, వెంకన్న, దత్తు, హరికృష్ణ, సోమ లక్ష్మీ, భారతీ, పద్మ, శేఖర్, బిచ్చన్న, ఎం.ఎస్ గౌడ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం యోగ గురు సత్తయ్య

### - మానసిక, శారీరక ఆరోగ్యం కోసం యోగా, ప్రాణాయామం చేయాలి

### - చిన్నతనం నుండి యోగ, ప్రాణాయామాలు చేస్తే రోగాలన్నీ దూరం





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** యోగ చేయడం వల్ల సమస్త రోగాలు నశించి ఆరోగ్యంగా జీవిస్తామని యోగా గురువు సత్తయ్య పేర్కొన్నారు. చిన్న వయసు నుండి యోగా ప్రాణాయామం అభ్యసించడం వల్ల మానసిక శారీరక రోగాలు రాకుండా ప్రశాంతమైన జీవితం గడపవచ్చు అన్నారు ముఖ్యంగా ఆహారపు అలవాట్లు మన ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని మంచి ఆహారం సేవించే వాళ్ళు అనారోగ్య భారిన పడరని తెలిపారు. ఫిబ్రవరి 10 నాడు గుండ్లపల్లి డిండి గురుకుల్ అమ్మాయిలకు ఉస్మాన్ గంజ్ భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి మహేశ్వరం గిరిజన వసతిగృహం కారుణ్యభారతి చాంద్రాయణగుట్ట ఆశ్రమం వివిధ ప్రాంతాలలో భారత్ స్వాభిమాన్ ట్రస్ట్, లక్ష్మినేశ్వర టెంపుల్ శివ గంగ నగర్ గోశాల కూల్ బాక్స్ సుమన్ వినయ్ గురూజీ మిత్ర క్లబ్ గౌలిపుర రమేష్ దశరథ్ నరేష్ కృష్ణ దామోదర్ రెడ్డి దక్షిణ జిల్లా భాగ్యనగర్ ఆధ్వర్యంలో పూజ్య స్వామి రాందేవ్ బాబా దివ్య ఆశీస్సులతో ప్రతిరోజు ధ్యానము ప్రాణయమాలు ఆసనాలు ఆహార నియమాల పట్ల ఆరోగ్యమే మహాభాగ్యము సమాజానికి నిరంతర సేవలు సీనియర్ యోగ ప్రచారకులు సత్తయ్య యోగ గురువు నేర్పించారు.

# మేడారంలో అవినీతి అధికారులు

### తాడ్వాయి ఎం పి ఓ మేడారం జి పి సెక్రటరీ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి : పులశే బాలకృష్ణ తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు



**ములుగు(ప్రశ్న న్యూస్)** సమ్మక్క సరళమ్మ మేడారం జాతరలో తై బజారుకు సంబందించిన టెండర్ విధానం చేయకుండా అధికారులే మేడారంలో వ్యాపారం చేసే వ్యాపారస్థుల దగ్గర మేము కలెక్టర్, డి పి ఓ పంచాయతీ అధికారులమంటూ డబ్బులు వాసులు చేస్తున్నారు, తై బజారు లోకల్ పంచాయితీ తీర్మానంతో చేసుకునేవాళ్ళు కానీ ఇప్పుడు రూల్స్ కు విరుద్దంగా అధికారులే వసూళ్లకు పాల్పడుతున్నారు, ఈ ప్రక్రియ రూల్స్ ప్రకారం చేస్తే 20 నుండి 30 మంది యువకులకు ఉపాధి పని కల్పించిన వాళ్ళు అవుతారు కానీ ఇప్పుడున్న తాడ్వాయి ఎం పి ఓ మేడారం జీపీ సెక్రటరీ మాత్రం టెండర్ వేసే విధానానికి అడ్డు పడుతున్నారు, వీరిని వెంటనే బదిలీ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదివాసి తుడుం దెబ్బ సంఘాల తరఫున డిమాండ్ చేస్తున్నాం.

# దారి దోపిడీకి పాల్పడిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దారి దోపిడీకి పాల్పడిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించిన పంజాగుట్ట పోలీసులు, రాజీవ్ కుమార్ అనే నేపాల్ దేశస్తుడు అతని మిత్రులు దిలీప్, బచన్ కుమార్ లతో కలిసి రాత్రి ఒంటి గంట ప్రాంతంలో అమీర్పెట్ లో నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో ఆరుగురు వ్యక్తులు వారిని అడ్డగించి, వారిని బెదిరించి వారి వద్ద నుండి 10 వేల రూపాయల నగదు, ఒక మొబైల్ ఫోన్ లాక్కొని కార్ లో పారిపోయారని తెలిపారు. సిసి కెమెరాల ఆధారంగా నిందితుల లోకేషన్ తెలుసుకొని వారిని అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 10 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నమని తెలిపారు. జల్సాలకు అలవాటుపడి బెదిరింపులకు పాల్పడుతున్న మొహమ్మద్ జుబైర్, సయ్యద్ అఫ్రోజ్, సయ్యద్ ఆదిల్, మహమ్మద్ సమీర్, అబ్దుల్ నదిం, షేక్ నవాజ్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని పంజాగుట్ట డివిజన్ ఏసిపి మోహన్ కుమార్ తెలిపారు.

## పోలీసులు, విద్యార్థుల సమిష్టి కృషితో

# మాదకద్రవ్యాల నిర్మూలన

### డ్రగ్స్‌పై పోరాడడంలో యువత చురుగ్గా పాల్గొనాలి: సందీప్ శాండిల్య





**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మాదకద్రవ్యాల వినియోగం నివారణపై అవగాహన కల్పించే లక్ష్యంతో రాచకొండ భద్రతా మండలి రాచకొండ పోలీస్ కమిషనరేట్ సహకారంతో శనివారం హైదరాబాద్‌లోని బిట్స్ పిలానీ క్యాంపస్‌లో మత్తుపదార్థాల దుర్వినియోగ నిరోధక సదస్సు -2024 ను నిర్వహించింది. కార్యక్రమంలో డ్రగ్స్‌పై అవగాహన కల్పించే మార్గదర్శకాల పోస్టర్‌లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ స్టేట్ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టీఎస్ఎన్ఏబీ) డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం సమాజంపై, ముఖ్యంగా యువతపై ఎలాంటి దుష్ప్రభావం చూపుతోందో వివరించారు. డ్రగ్స్ ఇతర నిషేధించబడిన సైకోట్రోపిక్ పదార్థాలు వాడడం ద్వారా తెలివైన విద్యార్థులు తమ విద్య భవిష్యత్తును ఎలా పాడు చేసుకుంటున్నారో వివరించారు. అన్ని రకాల మాదక ద్రవ్యాల దుర్వినియోగాన్ని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. డ్రగ్స్‌పై పోరును సామాజిక బాధ్యతగా తీసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ లక్ష్యాన్ని సాధించే సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పోలీసులకు సూచించారు. నగరంలో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కొత్త సంవత్సరానికి ముందు పబ్‌లను తనిఖీ చేశామన్నారు. డ్రగ్స్ ప్రాణాంతకమని వాటి వినియోగం వల్ల మెదడు నియంత్రణ కోల్పోతుందని జీవితంలో అనేక అనర్థాలకు దారితీస్తాయని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ వాడితే ముందు రెచ్చిపోయి ఆ తర్వాత అలవాటైపోతుంది అది లేకుండా బతకలేం అన్న స్థాయికి దిగజారుస్తుందని అన్నారు. మత్తు పదార్థాలు ఒక్కసారి సేవిస్తే వాటికి శరీరం అలవాటు పడుతుందని వాటిని మానుకోవాలని డ్రగ్స్‌కు బానిసలుగా మారిన వారి జీవితాలు దుర్భరంగా మారుతాయని పేర్కొన్నారు. రాచకొండ సిపి శ్రీ సుధీర్ బాబు ప్రసంగిస్తూ విద్యార్థులు తమ జీవితంలో ఒక్కసారి కూడా డ్రగ్స్‌ని ఉపయోగించవద్దని కోరారు. విద్యార్థులకు భరోసా ఇస్తూ అన్ని కళాశాలలు, హాస్టళ్లలో అవగాహన కార్యక్రమాలు చేపడతామన్నారు. అదే సమయంలో డీలర్లు, డ్రగ్ సరఫరా దారుల నుండి వినియోగదారుల వరకు మొత్తం డ్రగ్ చైన్‌ను నాశనం చేయడానికి మేము కఠినమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాచకొండ పోలీసులు ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మొత్తం 12 పీడీ కేసులను నమోదు చేశారని, సుమారు 5 కోట్ల విలువైన డ్రగ్స్ ఇతర నిషేధిత సైకోట్రోపిక్ పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. డ్రగ్స్ విక్రయదారులు, వినియోగదారులను గుర్తిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, సరఫరా గొలుసును ఛేదించేందుకు ఆ సమాచారం ఉపయోగపడుతుందని విద్యార్థులకు సూచించారు. డ్రగ్స్ వ్యాపారులు వాటిని వినియోగించరని, యువతకు మాత్రమే డ్రగ్స్ విక్రయిస్తున్నారని యువత గమనించాలని అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, నిషేధించబడిన ఇతర మందుల వాడకానికి వ్యతిరేకంగా మరింత అవగాహన కార్యక్రమాలు అవసరమని సీపీ నొక్కిచెప్పారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు సీపీ సూచించారు. డ్రగ్స్ వాడడం వల్ల వారి విలువైన శారీరక, మానసిక ఆరోగ్యం అనేక విధాలుగా నాశనం అవుతుందని పేర్కొన్నారు. డ్రగ్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొని డ్రగ్స్ ఫ్రీ సొసైటీగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని సీపీ సూచించారు. డ్రగ్స్‌పై పోరులో రాచకొండ భద్రతా మండలి చేస్తున్న కృషిని సీపీ అభినందించారు. రాచకొండ కమిషనరేట్ ఆర్‌కెఎస్‌సితో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అనేక ఇంజనీరింగ్ కళాశాలల్లో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి కళాశాలలో డ్రగ్స్ మహమ్మారిపై పోరాడి తోటి విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రత్యేక విద్యార్థి సంఘాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీపీ సైబరాబాద్ అవినాష్ మహంతి మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు చాలా దారుణమని, విద్యార్థులు వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎంతో మంది అధికారులు ఇతర విజయవంతమైన వ్యక్తులు తమ జీవితంలో ఏదైనా సాధించడానికి అనేక అడ్డంకులను ఎదుర్కొన్నారనే విషయాన్ని మొహంతి వివరించారు. మహంతి ఐపీఎస్ ల శిక్షణ సమయంలో వారి బ్యాచ్‌మేట్ అయిన ఐపీఎస్ ఆఫీసర్ మనోజ్ శర్మ యొక్క స్ఫూర్తిదాయకమైన విజయగాథ ఆధారంగా రూపొందించబడిన ఇటీవలి బాలీవుడ్ చిత్రం 12%ష్ట్ర% ఫెయిల్ గురించి ప్రస్తావించారు. ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడం ఆరోగ్యకరమైన అలవాట్లను ఆచరించడం విజయాన్ని చేరుకోవడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఎరిన్ ఫిషర్, యుఎస్ కాన్సులేట్ చీఫ్ ఇన్వెస్టిగేటర్, భోంగిరి డీసీపీ రాజేష్ చంద్ర, డీసీపీ మల్కాజిగిరి పద్మజ, డీసీపీ ఎస్ఓటీ గిరిధర్, ఎల్బి నగర్ డీసీపీ ప్రవీణ్, ఎస్బి డీసీపీ కరుణాకర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ మహేశ్వరం సునీతారెడ్డి, డీసీపీ ఎస్ఓటీ మురళీధర్, ఏడీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ రెడ్డి, ఎండ్ నౌ ఫౌండర్ అనిల్ రాచమల్ల, ఆర్కేఎస్సీ కోశాధికారి గగన్ దీప్ కోహ్లి, ఇతర అధికారులు పలు కళాశాలల విద్యార్థులు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో సుందరీకరణకు చర్యలు





**శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)** ఇందులో భాగంగా దేవస్థానం ఉద్యానవనాలలో పలురకాల సుందరీకరణ మొక్కలు నాటబడుతున్నాయి. దేవస్థానం గో సంరక్షణశాలలో కూడా ఉసిరి, జమ్మి, మామిడి, సపోటా, తెల్లమద్ది, సింహాచల సంపెంగ, వేప, నేరేడు, జువ్వి, పారిజాతం మొక్కలను నాటబడ్డాయి. అదేవిధంగా పాతపుష్కరిణి చుట్టూ ఉన్న ప్రదేశం, ఇంజనీరింగు స్టోరు సమీప ప్రాంతం, ఆగమ పాఠశాల సమీపంలోని కూడలి ప్రాంతం మొదలైన చోట్ల ల్యాండ్ స్కేపింగ్ గార్డెనింగు పనులు చేపట్టబడ్డాయి. కాగా బాహ్యవలయరహదారిలో కూడా కానుగ, రావి, మర్రి, జువ్వి, వేప, నేరేడు మొదలైన మొక్కలు నాటబడ్డాయి. గత వర్షాకాలంలో ఈ వలయరహదారిలో సుమారు 2వేల మొక్కలను నాటడం జరిగింది. ఇటీవల భ్రామరీ పుష్ప వనంలో మామిడి మొక్కలు నాటబడ్డాయి. మొత్తం 20 ఎకరాల విస్తీర్ణంగల భ్రామరీ పుష్పవనంలో ఈ మామిడి మొక్కలను 3 ఎకరాలలో నాటడం జరిగింది. కాగా సుందరీకరణలో భాగంగా ఆలయప్రాంగణములో పలు రకాల మొక్కల కుండీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆలయ సాలుమండపాల పొడవునా, నవబ్రహ్మాలయాల ముందు, సహస్రదీపాలంకరణ మండపం ముందు భాగం, అమ్మవారి ఆలయం మెట్ల మార్గం తదితర చోట్ల ఈ మొక్కల కుండీలను నెలకొల్పడం జరిగింది. పొగడ, భోగని వ్లియా, విచ్చియామెర్లీ గ్రీన్, మొదలైన మొక్కలను ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా రుద్రాపార్కు మరియు ఆలయ దక్షిణమాడవీధి వద్దగల రుద్రాక్షవనంలో మొక్కలతో రూపొందించబడిన శివలింగరూపాలు మరియు కళారూపాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఓంకారం, శివలింగం మరియు ఏనుగు, జింకలు మొదలైన కళారూపాలు ఉద్యానవనాలలో ఏర్పాటు చేయబడ్డాయి.

## రెక్క ఆడితే కానీ డొక్కాడని పరిస్థితి
## చేనేత కార్మికులకు దుస్థితి

**- కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా నేతన్నలకు మంచి రోజులు వచ్చేనా...!**

**- జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్**

**జోగులాంబ గద్వాల :** ;తెలంగాణ రాష్ట్రంలో చేనేత కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా మారుతున్నాయని జోగులాంబ గద్వాల జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తట్టే మహేష్ పేర్కొన్నారు. ఒకప్పుడు చేనేత కళాకారులుగా పేరుపొందిన నేతన్నలు ప్రస్తుతం చేనేత కార్మికులుగా పిలవబడుతున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని గడ్డు పరిస్థితులలో అనుభవిస్తున్న చేనేత కళాకారులు ..,,,రాట్నం. తిరగదు ..,,,కడుపు నిండదు,,, అంటూ జీవిస్తున్న నేతన్నలు చాలీచాలని కూలీలతో పూట గడవడమే కష్టంగా మారిందని పేర్కొన్నారు. మారుతున్న జీవితాలు, చేనేత సన్నగిల్లి కడు దీనావస్థలో సంసార జీవితాలు నెట్టుకొస్తున్న నేతన్న కుటుంబాలు. జోగులాంబ గద్వాల జిల్లాలో జియో ట్యాగ్ కలిగిన రిజిస్టర్ పొందిన 3200. మగ్గాలు ఉన్నాయని, ఇందులో మగ్గం నేసేవారు ,సహాయ కార్మికులుగా అంచు పట్టేవారు, కండెలు చుట్టేవారు, ప్రతి జియో టాకు ముగ్గురు పనిచేస్తేనే ఒక మగ్గం నడుస్తుంది. దాదాపు చేనేత మగ్గాలు నేస్తూ జీవనం గడుపుతున్న 12వేల కుటుంబాలు జిల్లాలో నివసిస్తున్నారు

న్నారు. దాదాపు చేనేత కార్మికుల సంఖ్య 30 వేల వరకు ఉన్నారని అంచనా. ఇందులో 90 శాతం చేనేత కార్మికులు చాలీచాలని కూలీలతో జీవిస్తున్నారని, కార్మికులు వాపోతున్నారు. మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కళాకారులకు కార్మికులకు అండగా ఉండి వారి కష్టాలను తీరుస్తారని, వ్యవసాయ రంగం తర్వాత రెండవ స్థానంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకుంటారని, గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగిస్తూ, మరిన్ని సంక్షేమ పథకాలు చేనేత కార్మికుల కొరకు ప్రవేశపెట్టి ఆదుకోవాలని చేనేత కళాకారులుగా నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉండాలంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత, జౌళి శాఖకు మరిన్ని నిధులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వివిధ సంక్షేమ పథకాలు మంజూరు చేసి వాటిని అమలుపరిచి చేనేత కళాకారులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తట్టే మహేష్ విజ్ఞప్తి చేసారు.

## వైఎస్ఆర్సిపి కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి వైఎస్ఆర్ సీపీ ఇంచార్జి బుట్టా రేణుక

**ఎమ్మిగనూరు** ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్సార్సీపీ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఎమ్మిగనూరు వైసీపీ అభ్యర్థి బుట్ట రేణుక అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా పార్టీ కార్యాలయం ముందు వైసిపి పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం వారు రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డిరి సహకారంతో ఎమ్మిగనూరులో వైసీపీకి అత్యధిక మెజారిటీతో గెలిచి జగనన్నకు కనుక అందిస్తామని తెలిపారు. ఈరోజు నుండి నియోజకవర్గంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తామని చెప్పారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలు ప్రతి కుటుంబానికి లబ్ధి జరిగాయని, మరలా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేపథకాలు అందించేందుకు వీలు ఉంటుందన్నారు. మరోమారు జగనన్న సీఎం అవడం ఖాయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నీలకంఠప్ప , నియోజకవర్గ నాయకులు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రాదు

## - రైతు అందోళన

**రంగారెడ్డి** విద్యుత్ సమస్యతో వేగలేక పురుగుల మందు డబ్బాతో సబ్ స్టేషన్ ముందు రైతు ఆందోళన కు దిగారు. రంగారెడ్డి - మంచాల మండలం తిప్పాయిగూడకు చెందిన జెనిగె సత్తయ్య అనే రైతు బోరు మోటార్ విద్యుత్ సమస్యతో సక్రమంగా పనిచేయడం లేదు. విద్యుత్ శాఖ అధికారులను పలుమార్లు కోరినా స్పందించలేదు. వరి పంట ఎండిపోయే ప్రమాదం ఉందని పురుగుల మందు డబ్బాతో సబ్ స్టేషన్ ముందు ఆందోళనకు దిగాడు.

## ఏసీబీ ఉచ్చులో చిక్కుకున్న

# మునిసిపల్ టౌన్ ఏఈ



**మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్)** మహబూబ్ నగర్ జిల్లా మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న టౌన్ ఏఈ పృథ్వీ శనివారం ఏసిబి అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబి డిఎస్పి కృష్ణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మున్సిపల్ కాంట్రాక్టర్ పి. యాదయ్య నుంచి 50 వేలు లంచం తీసుకుంటుండగా పట్టణంలోని మెట్టుగడ్డ సమీపంలో ప్రత్యక్షంగా పట్టుకోవడం జరిగిందని తెలిపారు. కాంట్రాక్టర్ గత సంవత్సరం మున్సిపాలిటీకి సంబం ధించి రెండు పనులకు ఆన్లైన్లో టెండర్ వేసి 11 లక్షలకు దక్కించుకున్నాడని తెలిపారు. ఈ పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్ యాదయ్య ఆ పనులకు సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో ఎంవి రికార్డు చేయాలని ఏఈ పృద్విని కోరగా లంచం డిమాండ్ చేశాడని తెలిపారు. ఈ విషయాన్ని కాంట్రాక్టర్ యాదయ్య ఈనెల 7వ తేదీన ఎసిబికి ఫిర్యాదు చేశాడని చెప్పారు.. పథకం ప్రకారం ఏఈ పృద్వికి ఒప్పుకున్న 50 వేల రూపాయలు పట్టణంలోని మెట్టుగడ్డ సమీపంలో యాదయ్య ఇస్తుండగా ప్రత్యక్షంగా పట్టుకొని అతనిపై కేసు నమోదు చేశామని తెలిపారు. అనంతరం విచారణ నిమిత్తం నిందితుడిని మున్సిపల్ కార్యాలయానికి తీసుకొచ్చి అందుకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించామని, నేడు ఏసిబి స్పెషల్ కోర్టు నాం పల్లిలో అప్పగిస్తా మని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు డబ్బులు డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని లేదా నేరుగా మహబూబ్నగర్ కార్యాలయంలో సమాచా రం ఇవ్వవచ్చని వెల్లడించారు.

# పల్లెకు పోదాం అంటున్న బీజేపీ

**విజయవాడ :** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ జోరు పెంచుతోంది. కేంద్ర నాయకత్వం ఒకవైపు కూటమిలో చేరే దిశగా చర్చలు జరుపుతుంటే.. రాష్ట్ర నాయకత్వం రాష్ట్రంలో బలాన్ని పెంచుకునే దిశగా కార్యకలాపాలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలోనే పల్లెబాట పేరుతో రెండు రోజులపాటు గ్రామాల్లో ఇంటింటికీ తిరిగాలని నిర్ణయించింది. గడిచిన పదేళ్లలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి లబ్ధి చేకూర్చింది, భవిష్యత్‌లో ఏం చేయబోతోందన్న విషయాలను ప్రజలకు ఈ కార్యక్రమంలో భాగంగా వివరించనున్నారు. పల్లెకుపోదాం పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం సిద్ధమైంది. ఒక పక్క కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ప్రజలు దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా వివిధ స్థాయిల్లోని పార్టీ బాధ్యతలు గ్రామాలకు వెళ్లనున్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో భాగంగా పాల్గొనేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కృష్ణా జిల్లా గుడివాడ నియోజకవర్గం పరిధిలోని క్రోసూరు గ్రామంలో శని, ఆదివారాల్లో ఆమె పర్యటించనున్నారు. రెండు రోజులపాటు ఇదే గ్రామంలో ఉండి ఇంటింటికి వెళ్లి సమస్యలను తెలుసుకోవడంతోపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించి బీజేపీకి అండగా ఉండాలని కోరనున్నారు. పల్లెకు పోదాం కార్యక్రమంలో బీజేపీతోపాటు బీజేపీ అనుబంధ విభాగాలు పాల్గొనేలా ఇప్పటికే పార్టీ నాయకత్వం నుంచి ఆదేశాలు అందాయి. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న నాయకులు, కార్యకర్తలు ఈ రెండురోజులపాటు గ్రామాల్లోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలవనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత వారం 25 పార్లమెంట్ నియోజకవర్గాలు పరిధిలో కార్యాలయాలు ఏర్పాటు చేసిన బీజేపీ.. తాజాగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికలకు కేడర్‌ను సమాయత్తపరిచే దిశగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తోంది. పల్లెకు పోదాం కార్యక్రంలో భాగంగా గుర్తించిన అంశాలు, సమస్యలను రాష్ట్ర నాయకత్వం కేంద్ర నాయకత్వానికి నివేదిక రూపంలో అందించనుంది. ఆయా గ్రామాల్లో పర్యటించే నేతలు, కార్యకర్తలు ప్రజలతో మమేకమవుతూ వివిధ అంశాలపై చర్చిస్తారు. మరో వైపు స్థానికంగా ఉన్న పరిస్థితులను అవగతం చేసుకోవడంతోపాటు కేంద్ర నాయకత్వం దృష్టికి అక్కడ ఉన్న ఇబ్బందులు, ఇతర అంశాలను తీసుకెళ్లనున్నారు. అవసరమైతే స్థానికంగా ఉండే సమస్యలను పరిష్కరించేందుకు పోరాటాలు, నిరసన కార్యక్రమాలను భవిష్యత్‌లో నిర్వహించేలా బీజేపీ రాష్ట్ర నాయకత్వం దృష్టి సారించనుంది. మరో మూడు నెలలపాటు ప్రజాక్షేత్రంలోనూ ఉంటే పార్టీని బలోపేతం చేయడంతోపాటు పదేళ్లలో మోదీ ప్రభుత్వం చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం అడుగులు వేస్తోంది. మరో వైపు పొత్తు చర్చలు ముగిసి, సీట్ల పంపకాలు పూర్తయితే బీజేపీ రాష్ట్రంలో మరింత జోరు పెంచే అవకాశముందని చెబుతున్నారు. రానున్న ఎన్నికల్లో కనీసం మూడు నుంచి ఐదు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా రాష్ట్ర బీజేపీ పెట్టుకుంది. ఇందుకోసం ఇప్పటికే గ్రౌండ్ లెవెల్‌లో పని చేస్తోంది. తాజాగా చేపట్టిన కార్యక్రమం అందుకు మరింత బలాన్ని చేకూరుస్తుందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి

# షకీల్‌కు హైకోర్టులో ఊరట

**హైదరాబాద్ :** బేగంపేట ప్రజాభవన్ వద్ద కారుతో బారికేడ్లను ఢీకొట్టిన కేసుకు సంబంధించి బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమిర్ మరో ఇద్దరిపై పోలీసులు జారీ చేసిన లుక్ అవుట్ సర్క్యులర్ ను నిలిపేస్తూ శుక్రవారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. కుమారుడి కారు ప్రమాదం కేసులో షకీల్ ను అరెస్ట్ చెయ్యొద్దని ఆదేశించింది.

అయితే, పిటిషనర్లు ఈ నెల 23లోగా పోలీసుల ముందు విచారణకు హాజరై దర్యాప్తునకు సహకరించాలని షరతు విధించింది. గతేడాది డిసెంబరులో ప్రజాభవన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించిన కేసులో షకీల్ కుమారుడు సాహిల్ తో పాటు స్నేహితులపై కూడా కేసు నమోదైంది. దర్యాప్తునకు సంబంధించిన కేసులో భాగంగా జారీ చేసిన లుక్ అవుట్ సర్క్యులర్లను సవాల్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే షకీల్, సయ్యద్ సాహెద్ రహమాన్, మహ్మద్ ఖలీల్ హైకోర్టులో శుక్రవారం అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన జస్టిస్ కె.లక్ష్మణ్.. ఈ కేసుపై పోలీసులు ఎందుకింత వేగంగా దర్యాప్తు చేస్తున్నారో తెలియడం లేదని, అదే సామాన్యులైతే ఇలానే చేస్తారా అంటూ అడిగారు. ఏడేళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో సీఆర్పీసీ 41ఏ కింద నోటీసులు జారీ చేసి విచారణ చేయాల్సి ఉండగా అరెస్టులు ఎందుకు చేస్తున్నారంటూ ప్రశ్నించారు. వాదనలు విన్న న్యాయమూర్తి పిటిషనర్లకు వ్యతిరేకంగా జారీ చేసిన ఎల్వోసీని సస్పెండ్ చేస్తూ ఆదేశాలిచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు సోహెల్ హైదరాబాద్ ప్రజా భవన్ వద్ద గతేడాది డిసెంబర్ 23న అర్ధరాత్రి బీభత్సం సృష్టించారు. ఓ బీఎండబ్ల్యూ కారుతో అక్కడ ఉన్న బారికేడ్లను తొక్కుకుంటూ వెళ్లారు. అనంతరం కేసు నుంచి తప్పించుకునేందుకు డ్రైవర్‌ను లొంగిపోమని చెప్పి పంపించాడు.

అయితే సీసీ టీవీ ఫుటేజ్‌తోపాటు స్థానికులను విచారించిన పోలీసులు డ్రైవింగ్ చేస్తుంది డ్రైవర్ కాదని సోహెల్ అని గుర్తించారు. ఈ ఘటనలో అతన్ని నిందితునిగా చేర్చామని వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ తెలిపారు. గతంలో కూడా ఓ ప్రాంతంలో కారుతో విధ్వంసం సృష్టించి సోహెల్ ఒకరి మృతికి కారణమయ్యాడని డీసీపీ పేర్కొన్నారు. మరోవైపు, ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన సీఐను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ప్రమాదం తర్వాత సోహెల్‌ను పోలీసులు అరెస్టు చేశారని చెబుతున్నారు. స్టేషన్‌కు తరలించిన తర్వాత మాజీ ఎమ్మెల్యే షకీల్ అనుచరులు వచ్చి సోహెల్‌ను విడిపించుకొని వెళ్లారని అంటున్నారు. ఈ దృశ్యాలన్నింటినీ చూసిన ఉన్నతాధికారులు సీఐ దుర్గారావును సస్పెండ్ చేశారు. ఈ కేసులో పంజాగుట్ట ఇన్స్‌పెక్టర్‌తో పాటుగా బోధన్ సీఐని కూడా అరెస్ట్ చేసినట్లు డీసీపీ తెలిపారు. తుడికి పోలీసులు సహకరించినట్టు ఆధారాలు కూడా ఉన్నాయని అన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే మొత్తం 16 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

# కోల్ బెల్టులో దొంగల హల్ చల్

## - రెండు ఏటీఎంలను ధ్వంసం చేసిన దొంగలు

**పెద్దపల్లి** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దొంగలు హల్ చల్ చేశారు. పారిశ్రామిక ప్రాంతంలోని గౌతమి నగర్ ఎస్బిఐ ఎటిఎం ను గ్యాస్ కట్టర్ తో ధ్వంసం చేసి అందులో ఉన్న లక్షలాది రూపాయలు ఎత్తుకెళ్లారు. అలాగే గోదావరిఖని పట్టణ శివారు గంగానగర్ ఏటీఎం ను పగలగొట్టేందుకు ప్రయత్నం చేశారు. గౌతమి నగర్ లో ఉన్న ఏటీఎంలో సుమారు 15 లక్షల వరకు డబ్బులు ఉన్నట్లు సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. సమాచారం తెలిసిన వెంటనే గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస రావు, పోలీసు అధికారులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా దొంగలు హల్ చల్ చేయడంతో పోలీసులు సవాల్ గా తీసుకొని దొంగల కోసం వేట ప్రారంభించారు. అయితే గౌతమి నగర్ లో ఉన్న ఏటీఎంలో ఉన్న సీసీ కెమెరా కు స్ప్రే చల్లి గ్యాస్ కట్టర్ తో మిషన్ ను కట్ చేసి చాకచక్యంగా చోరికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటన అర్ధ రాత్రి ఒకటిన్నరకు జరిగినట్లు సీసీ కెమెరాలు రికార్డు అయిన దృశ్యాలను బట్టి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాప్రశ్న



## కేఆర్ఎంబికి ప్రాజెక్టులు

# అప్పచెప్పడం దారుణం

**- మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**

**నల్గొండ** గత బీఆర్ఎస్ పాలనలో.. కృష్ణా జలాలపై హక్కులను కేంద్రం చేతిలోకి వెళ్లకుండా కాపాడమని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కెఆర్ఎంబి కి ప్రాజెక్టులను అప్పజెప్పడం దారుణమన్నారు మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంతో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్నగర్, ఖమ్మం జిల్లాలకు తోపాటు హైదరాబాద్ తాగునీరు సహా కరెంటు ఉత్పత్తిపై పెత్తనమంతా కేఆర్ఎంబి చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉందన్నారు. కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయంతో దక్షిణ తెలంగాణ బీడువారే ప్రమాదం ఉందని.. ఈ విషయాలన్నీ ప్రజలకు చెప్పేందుకే మాజీ సీఎం, ఈఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆధ్వర్యంలో.. "చలో నల్లగొండ" బహిరంగ సభ తెలంగాణ ప్రజలకు తెలియజేస్తామని అయన చెప్పుకొచ్చారు. ఈనెల 13వ తేదీన జరిగే బహిరంగ సభ ప్రదేశాన్ని మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కంచర్ల భూపాల్ రెడ్డి జీవన్ రెడ్డి చిరుమర్తి లింగయ్యలతో కలిసి జగదీశ్ రెడ్డి పరిశీలించారు.

# బీజేపీ గిరిజన మోర్చా ఛలో అసెంబ్లీ

**హైదరాబాద్** భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నాడు ప్రభుత్వ సెలవు దినంగా వెంటనే ప్రకటించాలని మరియు భాగ్యనగరం నడిబొడ్డున 108 అడుగుల సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రభుత్వం ప్రతిష్టించాలని , మన్యం వీరుడు కొమరం భీం విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి వినతిపత్రం ఇవ్వడానికి శాంతియుతంగా అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరిన గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ గారిని మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనవత్ రవి నాయక్ గారు , సేవలాల్ జయంతి ఉత్సవ సమితి రాష్ట్ర కో-కన్వీనర్ అమ్మశ్రీను మరియు గిరిజన మోర్చా రాష్ట్ర , జిల్లా నాయకులను అక్రమ అరెస్టు చేసి అంబర్పేట పోలీస్ స్టేషన్ కి తరలించారు.
రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ ఈ అసెంబ్లీ సమావేశంలోనే బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నాడు ప్రభుత్వ సెలవు దినంగా వెంటనే ప్రకటించాలి. భాగ్యనగరం నడిబొడ్డున 108 అడుగుల సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రభుత్వం ప్రతిష్టించాలి. మన్యం వీరుడు కొమరం భీం 100అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేసారు.

## భువనగిరి హాస్టల్ను సందర్శించిన

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**భువనగిరి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి సంక్షేమ హాస్టల్ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ శనివారం సందర్శించారు. సంక్షేమ హాస్టల్లో ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారి ఎందుకు చేరుతున్నారు. వారిపై అత్యాచారాలు హత్యలు ఆత్మహత్యలు ఎందుకు అవుతున్నాయి. అసెంబ్లీ సమావేశంలో రెండు నిమిషాలు కూడా మౌనం పాటించలేదు. ప్రాజక్టుల పేరుతో డబ్బులు పెట్టుబడి పెట్టి కమిషన్లు దండుకుంటున్నారు కానీ హాస్టల్లపై అభివృద్ధి చేయాలని ఏ ఒక్క నాయకుడు కూడా మాట్లాడడం లేదని అన్నారు. ఈనెల 12న శాంతియుత ర్యాలీ ధర్నా హైదరాబాదులో చేపడతాం. ప్రభుత్వం న్యాయం చేయాలి దోషులను జైలుకు పంపాలి. బీఎస్పీ చేపట్టే ధర్నాలో హాస్టల్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనాలని అన్నారు.

## కోదాడ మునిసిపాలిటీ చైర్ పర్సన్ ప్రమీల,

# వైస్ చైర్మన్‌గా కందుల

**సూర్యాపేట** కోదాడ మున్సిపాలిటీ లో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం ఘట్టం ముగియడంతో శనివారం నాడు మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్నిక జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం కాంగ్రెస్ కైవసం చేసుకుంది. 35 కౌన్సిలర్లకు గాను ఒకరు మృతి చెందగా 34 మంది కౌన్సిలర్లు వున్నారు. చైర్పర్సన్ ఎంపికకు 29మంది మున్సిపల్ కౌన్సిలర్లు హాజరయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా సామినేని ప్రమీల రమేష్ ఏకగ్రీవ ఎంపిక జరిగింది., వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావు లు ఎంపికయ్యారు.....

# టీడీపీ కూటమికి 136 సీట్లు

**విజయవాడ** శ్రీకాకుళం నుంచి శ్రీకాళహస్తి వరకు సర్వే చేశా. టీడీపీ-జనసేన కూటమికి 136 అసెంబ్లీ, 21 ఎంపీ సీట్లు రావడం ఖాయమని సినీ నటుడు థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీ పృథ్వీ జోస్యం చెప్పారు. ఎన్నికల్లో పడిపోయే తొలి వికెట్ రోజాదే. టీడీపీ-జనసేన వచ్చాక రోజా అక్రమాలపై విచారణ జరగనుంది.
పవన్ మూడు పెళ్లిళ్లు చేసుకోవడం, రెండు చోట్ల ఓడిపోవడం వల్ల పోలవరం నిర్మాణానికి ఏమైనా నష్టం జరిగిందా అని అయన ప్రశ్నించారు. నా దగ్గర బ్రౌన్ కలర్ డైరీ ఉంది. ఎమ్మెల్యేలు ఎంత డబ్బు సంపాదించారో నోట్ చేశానని అన్నారు.

## నగరంలోని హరిహర క్షేత్రంలో వైభవంగా శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**- ధ్వజారోహణతో బ్రహ్మోత్సవాలకి శ్రీకారం చుట్టిన మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**- సనాతన ధర్మం ఆచరిస్తే అంతా మంచే జరుగుతుందన్న టీజీ వెంకటేష్**



**కర్నూలు** మంచి హృదయంతో సనాతన ధర్మాన్ని ఆచరిస్తే వారు తలచుకున్న కార్యం తప్పక సిద్ధిస్తుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. సంకల్ బాగ్ లో ఉన్న హరిహర క్షేత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీవారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలను ధ్వజారోహణ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ పవిత్ర తుంగభద్రా నదీతీరంలో ఈ ఆలయం కట్టిన వేళ విశేషం, అలాగే ఇక్కడ బ్రాహ్మణులు ఎంతో నిష్టగా పూజలు నిర్వహించడం వల్ల ఈ ఆలయానికి ఒక ప్రత్యేకత ఏర్పడిందన్నారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభించే రోజున, అలాగే ముగింపు చక్రస్నానం రోజున గరుడ పక్షి వచ్చి మూడు ప్రదక్షిణలు చేసి వెళ్లడం అనేది నిజంగా అద్భుతం అన్నారు. కొందరు దేవుడిని, సనాతన ధర్మాన్ని నమ్మమని అంటుంటారని.. అటువంటి వారు కూడా ఇక్కడికి వచ్చి ఈ అద్భుతాన్ని వీక్షించవచ్చునన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలను తిరుమలలో జరిగిన విధంగా, అదే పద్ధతిలో అంతే నిష్టగా ఇక్కడి పూజారులు నిర్వహించడం ఎంతో అభినందించదగ్గ విషయం అన్నారు. ప్రతి ఏడాది జరిగే ఈ బ్రహ్మోత్సవాలకు ప్రజలందరూ తరలివచ్చి స్వామివారి అనుగ్రహం పొందాలని టీజీ వెంకటేష్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ శర్మ, చంద్రశేఖర కల్మార మరియు వేద పండితులు పాల్గొన్నారు.

# నారాయణ ఇంట్లో దాడులు అమానుషం

**- శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్**

**- నారాయణ సహకారం తెలుగుదేశం పార్టీకి ఉండకూడదనేదే జగన్ లక్ష్యం**

**మంగళగిరి** తెలుగుదేశం పార్టీలో నాయకుడిగా ఉండడమే నారాయణ చేసిన తప్పా? అని శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ప్రశ్నించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
అంతమంది సిబ్బందితో దాడులు చేయడానికి నారాయణ ఏమైనా స్మగ్లరా? నారాయణ ఇంట్లో దాడులు అమానుషం. తెలుగుదేశం పార్టీ నాయకుడు నారాయణ ఇంట్లో సోదాలు చేయడం అన్యాయం. వ్యక్తిగత కక్షకు ఇది పరాకాష్ట. మాజీమంత్రి నారాయణపై జగన్ రెడ్డికి ఇంకా పగ తీరినట్టు లేదు. కోర్టు ఉత్తర్వులు లేకుండా 5గురు డీఎస్పీలు, 8మంది సీఐలు, వంద మంది పోలీసులతో నారాయణ ఇంటిని సోదా చేయడం అక్రమం. ఆయన ఏమైనా స్మగ్లరా? వైసీపీ ప్రభుత్వం వ్యవస్థల్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులను వేధించడానికి వ్యవస్థల్ని వాడుకుంటున్నారు ప్రతిపక్ష పార్టీ నాయకులను వేధించడానికి వ్యవస్థల్ని ఒక అస్త్రంగా ప్రభుత్వం వాడుకుంటోంది. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందనడానికి నారాయణ ఇంటి సోదాలే నిదర్శనం. ప్రతిపక్ష నాయకులను భయాందోళనలకు గురిచేసేందుకు వ్యవస్థల్ని ఉపయోగించుకుంటున్నారని అన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంచుతున్న నారాయణ
నారాయణ స్కూళ్లు, కాలేజీలు, మెడికల్ కాలేజీలు స్థాపించి మంచి పేరు గడించారు. మంచి విద్యా సంస్థలను స్థాపించి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. కింది నుండి కష్టపడి ఒక ఉన్నతస్థాయికి వచ్చిన వ్యక్తి నారాయణ. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను కాపాడుతూ వస్తున్నారు. బడుగు, బలహీనవర్గాలకు చెందిన పిల్లలకు ఫీజుల్లో రాయితీలిస్తూ విద్యా వ్యాప్తికి ఇతోధికంగా తోడ్పడుతున్నారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన వ్యక్తి నారాయణ. మంచి వ్యక్తులపైనా మీ దాడులు అని వైసీపీ నాయకులను ప్రశ్నిస్తున్నాను. నారాయణ దాదాపు 2 దశాబ్దాలుగా టీడీపీలో ఉండి చంద్రబాబుకు అత్యంత విశ్వాసపాత్రుడిగా ఉన్నారు. పార్టీ కేడర్ ను ప్రోత్సహిస్తూ వస్తున్నారు. ఆయన పార్టీకి చాలా సహకరిస్తూ వస్తున్నారు. పార్టీ ప్రతిష్ట కు కృషి చేస్తున్నారు. మాజీ మంత్రి నారాయణపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కక్ష తీరలేదు అధికారంలోకి వచ్చినప్పటినాటి నుంచి నేటి వరకు ప్రతిపక్ష నేతలపై వేధింపులు కొనసాగిస్తూనే ఉన్నాయి. మొదట నారాయణ విద్యా సంస్థలపై దాడులు చేసి అక్రమ కేసులు పెట్టారు. ఆ తరువాత రాజధానిలో అక్రమంగా భూముల కొనుగోళ్లు అంటూ కేసులు పెట్టారు. ఇవేవీ నిరూపించలేకపోయారు. ఇప్పుడు నారాయణ ఇంటిలోకి వెళ్లి సోదాలు జరిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా మాదక ద్రవ్యాల నిరోధక అధికారులు నారాయణ ఇంట్లో ఎలా సోదాలు జరుపుతారు? అధికారులు అక్రమంగా నారాయణ ఇంటిలోకి ఎలా వెళతారు? జగన్ మాట వింటే అధికారులు బలవ్వక తప్పదుజగన్ రెడ్డి చెప్పినట్లు అధికారులు వింటే రాబోయే రోజుల్లో అధికారులు బలవక తప్పదు. నారాయణ ఏమైనా తీవ్రవాదా? ఆయన ఇంట్లో సోదాలు జరపాల్సిన అవసరమేంటి? ఇంట్లో అంత కష్టపడి సోదాలు జరిపారు. ఏం దొరికాయో తెలపాలి. నారాయణ నెల్లూరు నుంచి పోటీ చేయబోతున్నాడని ఆయనను ఇప్పటినుంచే భయభ్రాంతానికి గురిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో గెలవలేక ఇప్పటి నుంచే ప్రతిపక్ష నేతల్ని బెదిరిస్తున్నారు. అధికారం కోల్పోతున్నా జగన్ లో ఇంకా మార్పు లేదని అన్నారు. అధికారం కల్పోతున్నా జగన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదు. జగన్మోహన్ రెడ్డి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. నారాయణ భార్యని హౌస్ అరెస్టు చేశారు. నారాయణ ఇంటిలోని మంచాలను ధ్వంసంచేశారు. నారాయణ ఇంటిలో ఎటువంటి మాదకద్రవ్యాలు, ధనం లభిచలేదు, అనవసరంగా దాడులు జరపడం ఎంతవరకు సబబని అన్నారు. 2014 నుండి నెల్లురును అభివృద్ధి చేసినవ్యక్తి నారాయణ2014నుండి 2019 వరకు నెల్లూరు పట్టణాన్ని నారాయణ అభివృద్ధి చేశారు. నారాయణ రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించారు. నెల్లూరు జిల్లా అభివృద్ధికి వందలాది కోట్లు ఖర్చు చేశారు. నెల్లూరు స్వరూపాన్నే మార్చేశారు. నారాయణను ఎందుకన్నా ఓడించామా అని నెల్లూరు వాసులు పాశ్చాత్తాపం పొందతుతున్నారు. ఇప్పుడు ఆయనను గెలిపించడానికి నెల్లూరు జిల్లా ప్రజలు సంసిద్ధంగా ఉన్నారు. అందరూ ఈసారి నారాయణ గెలవాలి అని అనుకుంటున్నారు. ఆధారాలు లేని ఆరోపణలు చేసి నారాయణ ఇంటిపై దాడి చేశారని అన్నారు.

# నగదు నగలు స్వాధీనం



**బద్వేలు** బద్వేల్ లో ఒక ముద్దాయిని అరెస్టు చేసి అతని వద్ద నుండి నగలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ యుగంధర్ శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు బద్వేలు మున్సిపాలిటీ గుంతపల్లి గ్రామానికి చెందిన గాలిపోతు రవిని అరెస్టు చేసి అతని వద్ద 11 గ్రాముల బంగారు నగలు 2.40 లక్షల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు రెండు రోజుల క్రితం బద్వేల్ లో జరిగిన దొంగతనానికి సంబంధించి రవిని అరెస్టు చేయడం జరిగిందన్నారు గతంలో జరిగిన దొంగతనం కేసులో కూడా రవి ముద్దాయిగా ఉన్నట్లు తెలిపారు విలేకర్ల సమావేశంలో ఎస్సై సత్యనారాయణ సిబ్బంది పాల్గొన్నారు కాగా సీఐ ఎస్సై పోలీస్ సిబ్బందిని మైదుకూరు డి.ఎస్.పి వంశీధర్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు

# ఆధునిక పరిజ్ఞానం అనివార్యం

**- ఆర్ఈఎస్ఎల్ సీహెచ్ఆర్వో సుజీవ్ నాయర్**



**పరవాడ** ఆధునిక యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం అనివార్యంగా మారిందని రీ సస్టెయినబిలిటీ లిమిటెడ్ సీహెచ్ఆర్వో డాక్టర్ సుజీవ్ నాయర్ అన్నారు. తమ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. గ్రామాల నుంచి ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు, దేశాలకు వెళ్లి ఉద్యోగం చేయటానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. తద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. పాఠశాలకు మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పదో



తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచే విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందిస్తామని రామ్‌కీ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఎమ్వీ రామిరెడ్డి ప్రకటించారు. వేదికపై నుంచి ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడిన విద్యార్థులను, పిల్లలకు సరైన మార్గనిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. సీడబ్ల్యూఎంపీ హెడ్ కె.రవికుమార్, ఫౌండేషన్ ప్రతినిధి కె.శ్రీకాంత్ మాట్లాడుతూ సస్టెయినబిలిటీ లిమిటెడ్ సౌజన్యంతో పరిసర గ్రామాల్లో విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకేశ్వరరావు, కమిటీ చైర్ పర్సన్ పి.పద్మావతి, ఉపాధ్యాయులు విక్టోరియా ఫ్రాన్సిస్, అన్నాజీరావు తదితరులు మాట్లాడారు.

## బిజెపి పార్టీ పల్లెకు పోదాం కార్యక్రమం

# విజయవంతం చేయాలి

**- మండల పార్టీ అధ్యక్షుడు కిరసాని రమేష్**

**అరకులోయ** బిజెపి పార్టీ ఆంధ్ర రాష్ట్రం లో చేపట్టినా పల్లెకు పోదాం కార్యక్రమం విజయవంతం చేయాలని దుంబ్రిగుడ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కిరాసని రమేష్ తెలిపారు రాబోయే ఎన్నికల్లో ఉద్దేశించి పల్లెకు పోదాం కార్యక్రమం భాగంగా కించుమండ పంచాయితి కోసొంగుడ గ్రామంలో గ్రామ సమస్యలు అడిగి తెలుసుకున్నారు కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులకు వివరించారు మహిళకు ఉజ్వల భవిష్యత్ ద్వారా ఉచిత గ్యాస్ అందించారు అన్నారు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకే పల్లెకు పోదాం కార్యక్రమం 21లక్షల గ్రామాలకు కార్య కర్తలు నాయకులు వెళ్ళి సమస్యలు గుర్తించి రాష్ట్ర పార్టీ నాయకత్వం కు తెలియ పరసలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు రమేష్ తెలిపారు

# జగన్ పాలనలో సీమకు ఊహించని నష్టం

**అనంతపురం** రాష్ట్ర ప్రయోజనాల కాపాడటంలో జగన్ ఘోర వైఫల్యం చెందారని టీడీపీ నేత కాల్వ శ్రీనివాసులు అన్నారు. ఎవరూ ఊహించని నష్టం రాయలసీమకు జగన్ పాలనలో జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వంతో జగన్ లాలూచీ కారణంగా ఆంధ్రప్రదేశ్, రాయలసీమ హక్కులు కాలరాయబడుతున్నాయన్నారు. కేంద్ర పెద్దల కాళ్ళు పట్టుకునే జగన్ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. భవిష్యత్తులో సాగు, తాగు నీటికి కష్టాలకు.. జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# శారదా పీఠం కట్టడాలపై ఆరా

**తిరుమల** తిరుమలలో విశాఖ శారదాపీఠం అక్రమ కట్టడాలపై హై కోర్ట్ కీలక ఆదేశాలు జారీ చేసింది. విశాఖ శారదాపీఠం అక్రమంగా కట్టడాలు చేస్తోందని తిరుపతికి చెందిన ఓంకార్ అనే వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు అడ్వకేట్ కమిషన్ నియమించింది. దీంతో అడ్వకేట్ కమిషన్ సభ్యులు నిర్మాణాలు జరగుతున్న ప్రాంతాలను సందర్శించి కట్టడాలపై ఆరాదీస్తున్నారు.

## విశాఖలో కొత్తగా

# ట్రాఫిక్ వాహనాలు

**విశాఖపట్నం** విశాఖ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని క్రమబద్ధిక రించేందుకు పోలీసులు చర్యలు ప్రా రంభించారు. నగరంలో పెరుగు తున్న ట్రాఫిక్ రద్దీ దృష్టి లో పెట్టుకొని ట్రాఫిక్ సిబ్బంది, ప్రమాద సమయా లలో అవసరమైన ట్రాఫిక్ పోలీస్ వాహనాల సంఖ్యను పెంచాల అధికా రులు చొరవ చూపిస్తున్నారు. దింట్లో భాగంగా నగరంలో కొన్ని సంస్థల సహకారంతో సమాకూర్చిన కొత్త వాహనాలను ప్రారంభించారు. మొత్తం 20 ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉపయోగిం చేలా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు, నగర పోలీస్ కమిషనర్ రవి శంకర్ వాహనాలను ప్రారంభించారు. నగరంలో రోడ్డు ప్రమాదాలు మరింత తగ్గేందుకు, ట్రాఫిక్ నిబంధనలు పాటిం చని వారిని కట్టడి చేసేందుకు ఈ వెహి కల్స్ సహాయ పడతాయని అన్నారు.

# బీజేపీకి వంగి వంగి దండాలా

**ఏలూరు :** వైఎస్సార్ చనిపోయాక జగన్ ఆక్రమాస్తుల కేసు ఈఎఫ్ఐలో వైఎస్సార్ పేరు చేర్చడం కాంగ్రెస్ పార్టీ కావాలని చేసిన తప్పు కాదని షర్మిల స్పష్టం చేశారు. అది తెలియక చేసిన పొరపాటే కానీ.. తెలిసి చేసిన పొరపాటు కాదన్నారు. నర్సీపట్నం నియోజకవర్గం ములగపుడి గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడారు. వైఎస్ఆర్ పేరు ఎఫ్ఐఆర్‌లో పెట్టిన విషయం తమకు తెలియదని సోనియా గాంధీ ఈ విషయం తనతో స్వయంగా చెప్పిందన్నారు. వైఎస్సార్ కుటుంభం అంటే గాంధీ కుటుంభానికి ఇప్పటికీ మమకారం ఉందని..వైఎస్సార్ అంటే సోనియాకి గౌరవం అని పేర్కొన్నారు. నా మనసు నమ్మింది కాబట్టే..కాంగ్రెస్ లో చేరానని స్పష్టం చేశారు. రాష్ట్రానికి, వైఎస్ కుటుంబానికి కాంగ్రెస్ ఏ మాత్రం మోసం చేయలేదని స్పష్టం చేశారు. వైఎస్సార్ ఆశయాలు సాధన అంటే జలయజ్ఞం ప్రాజెక్టులు మొత్తం పూర్తి చేయాలి కదా ?, ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలి కదా ?, ఎందుకు జలయజ్ఞం ప్రాజెక్ట్ లను నిర్లక్ష్యం చేశారు? అని ప్రశ్నించారు. జగన్ అన్న ప్రభుత్వంలో వ్యవసాయం దండగా అనిపించేలా చేశాడన్నారు. గిట్టుబాటు ధర లేదు, పంట నష్ట పరిహారం లేదు, సబ్సిడీ పథకాలు పూర్తిగా ఎత్తివేశారని వ్యాఖ్యానించారు. రైతులకు ప్రయోజనం పక్కన పెట్టి వాళ్ళ భూములే కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత కూలి పనులకు పోతున్నారన్నారు. రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే ఎన్నో పరిశ్రమలు వచ్చేవని.. ఇక్కడ 25 మంది ఎంపీలు ఉన్నారు..గాడిదలు కాస్తున్నారా? అని విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్రాన్ని మోసం చేస్తుంటే.. ఒక్క రోజు కూడా ఆందోళన చేసింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ లు రాజీనామా చేసి ఉంటే..హోదా వచ్చి ఉండేది కదా అని నిలదీశారు. బీజేపీ మీద దండయాత్ర చేయాల్సింది పోయి.. వంగి వంగి దండాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. జగన్ మోహన్ రెడ్డి ఒక కుంభ కర్ణుడని ఎద్దేవ చేశారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు అని నిద్ర లేచాడని.. 25 వేల ఆూఅ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 6 వేల పోస్టులు వేశారని మండిపడ్డారు.
మద్యపాన నిషేదం చేయకపోతే ఓటు అడగను అన్నాడని..నిషేదం పక్కన పెడితే ..సర్కారే మద్యం అమ్ముతుందన్నారు. జగన్ వాగ్దానాలు అన్ని మద్యం షాపుల్లో బ్రాండ్ పేర్లతో ఉన్నాయని పేర్కొన్నారు. కల్తీ మద్యం అమ్ముతూ జనాలను చంపుతున్నారని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా రాష్ట్రానికి రావాల్సిన హక్కులు ఒక్కటి అమలు కాలేదని..రాష్ట్ర విభజన హామీలు, రాజధాని నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

# 12న నితీశ బలపరీక్ష

**పాట్నా :** బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఫిబ్రవరి 12వ తేదీన అసెంబ్లీలో విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. ప్రభుత్వ బలాన్ని నిరూపించుకోడంలో భాగంగా బడ్జెట్ సమావేశాల్లో ఈ తీర్మానం తీసుకురానున్నారు. ఇప్పటికే అసెంబ్లీ సమావేశాల అజెండాని ప్రకటించింది సర్కార్. ఫిబ్రవరి 12న ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం అవుతాయి. ఆ తరవాత ప్రభుత్వం అసెంబ్లీ స్పీకర్ అవాద్ బిహార్ చౌదరిని తొలగించేందుకు తీర్మానం ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే ఆయనపై అవిశ్వాస తీర్మానం జారీ చేశారు. సివాన్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన చౌదరి...గత ప్రభుత్వం కూలిపోయినప్పటికీ ఇంకా రాజీనామా చేయలేదు. రాజీనామా లేఖని ఇచ్చేందుకూ ఆయన అంగీకరించలేదు. రాజ్యాంగ ప్రకారం పదవీకాలం ఎన్ని రోజులుంటే అన్ని రోజులు అదే పదవిలో కొనసాగుతానని స్పష్టం చేశారు. దీనిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోనుంది ప్రభుత్వం. చౌదరిని తొలగించేందుకు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తరవాత తమ బలాన్ని నిరూపించుకోనున్నారు నితీశ్ కుమార్. ప్రభుత్వం ఈ తీర్మానం ప్రవేశపెట్టే సమయానికి ఆయన స్పీకర్ కుర్చీలో కూర్చోరని చాలా గట్టిగా చెబుతున్నారు నేతలు. బిహార్‌లో 243 నియోజకవర్గాలుండగా...ఔఆం ప్రభుత్వానికి 128 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. ఖీఏఆ, కాంగ్రెస్, వామపక్ష పార్టీలకు 114 మంది ఎమ్మెల్యేలున్నారు. ఇందులో ఖీఏఆలోనే అత్యధికంగా 79 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. ఈ పార్టీలు ఏ ఒక్క ఎమ్మెల్యేనీ పోగొట్టుకోకుండా జాగ్రత్తగా కాపాడుకుంటున్నాయి. అటు ఔఆం ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. కేంద్రహోం మంత్రి అమిత్‌షా బిహార్ నేతలతో సంప్రందింపులు జరుపుతున్నారు. కాంగ్రెస్ తమ ఎమ్మెల్యేలను హైదరాబాద్ శివార్లలోని రిసార్ట్‌లకు తరలించింది. 9వ సారి బిహార్ ముఖ్యమంత్రిగా జనవరి 28వ తేదీన ప్రమాణ స్వీకారం చేశారు. మహాఘట్‌బంధన్ నుంచి బయటకు వచ్చిన నితీశ్...బీజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అంతకు ముందు గవర్నర్‌కి తన రాజీనామా లేఖ సమర్పించారు. ఆ తరవాత బీజేపీ మద్దతునిస్తూ ప్రకటించిన లేఖని ఆయనకు అందించారు. ఈ రెండు లేఖలనీ గవర్నర్ ఆమోదించడం వల్ల ప్రభుత్వ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయింది. నితీశ్ కుమార్‌తో పాటు సామ్రాట్ చౌదరి డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. మరో బీజేపీ నేత విజయ్ సిన్హా కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. జేడీయూ తరపున బిజేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రవణ్ కుమార్ మంత్రులుగా బాధ్యతలు తీసుకున్నారు. మొత్తం 8 మందిని మంత్రులుగా గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయించారు. మహాఘట్‌బంధన్‌లో చాలా సమస్యలున్నాయని, మునుపటి బలం ఆ కూటమిలో కనిపించడం లేదని రాజీనామా తరవాత తేల్చి చెప్పారు నితీశ్ కుమార్. అందుకే బయటకు రావాల్సి వచ్చిందని వెల్లడించారు. అటు ఎ.ఔ.ఆ.ఎ.ం కూటమిపైనా విమర్శలు చేశారు. కూటమి ఏర్పాటైందనే తప్ప ఎవరూ ఏమీ చేయడం లేదని మండి పడ్డారు. మాట్లాడుకోడమూ మానేశామని తెలిపారు. ఈ కారణాల వల్లే కూటమి నుంచి బయటకు వచ్చినట్టు స్పష్టం చేశారు.

### సహజీవనం చేస్తోందన్న కారణంతో

# ఓ మహిళపై దాడి

**- వివస్త్రగా చేసి కళ్లల్లో కారం కొట్టిన వైనం**

కామారెడ్డి ఫిబ్రవరి 10
;సహజీవనం చేస్తోందన్న కారణంతో ఓ మహిళపై దాడి జరిగిన ఘటన కామారెడ్డి జిల్లా మాచారం మండలంలో జరిగింది. అంతటితో ఆగకుండా మహిళను వివస్త్రగా చేసి కళ్లల్లో కారం కొట్టారు. మండలానికి చెందిన ఓ మహిళ.. రామారెడ్డి మండల కేంద్రానికి చెందిన నరేష్ అనే యువకుడితో సహజీవనం చేస్తోంది. గుట్టుగా సాగుతున్న వీరి వ్యవహారం కొన్నాళ్లకు బయటపడింది. నరేష్ కు పెళ్లి కావడంతో పద్ధతి మార్చుకోవాలని గ్రామపెద్దలు సూచించారు. అయినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదు. మరోసారి వారిద్దరూ సహజీవనం చేస్తున్నారనే సమాచారం తెలుసుకున్న నరేష్ భార్య కుటుంబ సభ్యులు కోపంతో ఊగిపోయారు. దుర్భాషలాడుతూ నరేష్ తో పాటు, మహిళపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా మహిళను వివస్త్రగా చేశారు. కళ్లల్లో కారం కొట్టి కులం పేరుతో దూషించారు.దాడి నుంచి ఎలాగో అలా తప్పించుకున్న బాధితురాలు నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. తనపై జరిగిన దాడిని వివరించారు. కులం పేరుతో దూషించారని తెలిపారు. చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ ఇన్సిడెంట్ ను సీరియస్ గా తీసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మహిళపై దాడి చేసిన మాచారెడ్డి మండలం అక్కపూర్ కు చెందిన ఐదుగురిని అరెస్టు చేశారు.

### పరాసరేశ్వర స్వామి ఆలయంలో

# మొదటి సంవత్సరాభిషేకం



**తిరుపతి** తిరుచానూరు వద్దగల యోగిమల్లవరంలో కొలువైన ఎంతో మహిమాన్వితమైన శ్రీ కామాక్షి అమ్మ సమేత పరాసరేశ్వర స్వామి ఆలయంలో ఇటీవలే కుంబాభిషేకం నిర్వహించిన విషయం విధితమే. కుంభాభిషేకం నిర్వహించి సంవత్సర కాలం కావస్తున్న సందర్భంగా మొదటి సంవత్సరాభిషేకం శాస్త్రానుసారం నిర్వహించారు. ఈ క్రతువులో భాగంగా శ్రీ కామాక్షి అమ్మ సమేత పరాసరేశ్వర స్వామి వారిని వేకువ జామున సుప్రభాతంతో మేలుకొలిపి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆ తర్వాత స్వామి అమ్మవార్లను కలశ రూపంలో అవహన చేసి భక్తి పూర్వకంగా అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించి శివునికి ఎంతో ప్రీతికరమైన ఏకాదశ రుద్రాభిషేకం,రుద్ర హోమం ఘనంగా నిర్వహించారు. భక్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని పంచాక్షరి మంత్రంతో శివయ్యను మనసారా స్మరించుకున్నారు. ఈ క్రతువులో యజమాన కంకణ భద్దుడైన ఆలయ చైర్మన్ శ్రీధర్ రెడ్డి పర్యవేక్షించారు . ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మమత ఆలయ ప్రధాన అర్చకులు మూర్తి గురుకుల్,అర్చకులు వినోద్ గురుకుల్ ప్రసాద్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా తొత్తుగా విశాఖ కలెక్టర్

**- ఎమ్మెల్యే వెలగపూడి**

**విశాఖపట్నం** విశాఖ కలెక్టర్ మల్లిఖార్జున్ వైసీపీ తొత్తుగా పని చేస్తున్నారని విశాఖ తూర్పు నియోజకవ ర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు.కలెక్టర్ మల్లిఖార్జునను ఎన్నికల విధుల నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి , ఎన్నికల కమిషనర్ లకు ఫిర్యాదు చేశాం దసపల్లా, హాయగ్రీవ భూములు అధికార పార్టీ నేతల పరమయ్యాయని,అధికార పార్టీ నేతలకు అను కూలంగా విఎంఆర్డిఎ మాస్టర్ ప్లాన్ మార్పు జరిగిందని అన్నారు.టీడీపీ సానుభూతి పరుల ఓట్లను ఇష్టానుసారంగా తొలగింపు జరిగిందని అన్నారు.కొత్త ఓట్లతో డబుల్ ఎంట్రీలు జరిగాయని,దొంగ ఓట్లను ఇష్టానుసారంగా చేర్చారని అన్నారు.ఎన్నిక ప్రక్రియ సజావుగా జరగాలంటే కలెక్టర్ మల్లిఖా ర్జునను తొలగించాలని డిమాండ్ చేశారు.?

## ప్రతి ఒక్కరికి వైద్య సేవలు

**బేతంచర్ల** ప్రతి ఒక్కరికి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఎం.పీ.పీ బుగ్గ నాగభూషణం రెడ్డి అన్నారు. శనివారం నాడు బేతంచర్ల పట్టణంలోని ఎన్జీవోస్ కాలనీలో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద 80 లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ వై.ఎస్.ఆర్ ఆరోగ్య కేంద్రాన్ని బేతంచర్ల మండల ఎం.పీ.పీ బుగ్గ నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ బాబు రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం ఖరీదు కావడంతో ప్రతి ఒక్క నిరుపేదకు వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసి వారి వద్దకే వైద్య సేవలను అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మూర్తుజావలి, మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ కాజా, మద్దిలేటి స్వామి ఆలయ చైర్మన్ రామచంద్రుడు, ఫ్లాట్ల దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# గురజాల కోర్టు జడ్జి డి. షర్మిల అనారోగ్యంతో మృతి



**పల్నాడు** గురజాల కోర్టులో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తున్న డి. షర్మిల కన్నుమూశారు.తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ. శనివారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు.మరణ వార్త విని పలువురు ప్రముఖులు, న్యాయవాదులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

### తెలంగాణ రాష్ట్ర సాధనలో

# ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది

**హైదరాబాద్** హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లో నూతన బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రేవంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది. సకల జనుల సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా రవాణాను స్తంభింపజేసి రాష్ట్ర సాధన పోరాటానికి సహకరించారు. తెలంగాణ వస్తే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని కార్మికులు భావించారు. కానీ 90రోజులు సమ్మె చేసినా ఆనాటి ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు.36 మంది కార్మికులు మరణించినా వారి కుటుంబాల గురించి ఆనాటి ప్రభుత్వం ఆలోచించలేదు. ఆత్మహత్య చేసుకున్నా మీ కార్మిక సంఘాలు రద్దు చేశారు తప్ప మీ సమస్యలు పరిష్కరించలేదు. ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడటంలో ఆర్టీసీ కార్మికులు ముఖ్య పాత్ర పోషించారు. ఆరు గ్యారంటీలలో మొట్టమొదటి హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటి బడ్జెట్ ఇవాళ ప్రవేశ పెట్టాం. రూ.2,75,891 కోట్ల వాస్తవిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టాం. వాస్తవాల ప్రాతిపదికన బడ్జెట్ ను రూపొందించాం. గత ప్రభుత్వంలా కాగితాల్లో చూపించి అబద్దాలు చెప్పదలచుకోలేదు. రాష్ట్ర ప్రజలు వాస్తవిక బడ్జెట్ ను అర్థం చేసుకోవాలి. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా ఆర్టీసీకి రూ.281 కోట్ల నిధులను విడుదల చేస్తున్నాం.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకం ఆర్టీసీ బలోపేతానికి ఉపయోగపడింది. మీ ఆశీర్వాదం వల్లే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు మీ ఆశీర్వాదం ఉండాలి.

# సిసి రోడ్లకు భూమి పూజ



**బేతంచర్ల :** బేతంచర్ల పట్టణంలోని ఐదో వార్డులో ఉన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఏరియాలలో సి.సి రోడ్లు లేక జనాలు ఇబ్బంది పడటంతో వారికి సి.సి రోడ్లు దాని వెంట కాలువల కోసం 1కోటి 65 లక్షల రూపాయలు మంజూరు కావడంతో శనివారం నాడు ఎం.పీ.పీ బుగ్గ నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ బాబు రెడ్డి శనివారం నాడు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని అందులోనూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి చొరవ తీసుకొని బేతంచర్ల మండలంలో నీరు, రోడ్లు, విద్యుకు కావలసిన సౌకర్యాలు అన్నీ కూడా కల్పిస్తున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మూర్తుజావలి, మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ కాజా, ఫ్లాట్ల దస్తగిరి, వార్డు కౌన్సిలర్ ముబీనా, బీరవోలు నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

**- మేయర్ డాక్టర్ శిరీష**






**తిరుపతి :** మహిళలకు సుస్థిర జీవనోపాధులు కల్పించాలన్న గౌరవ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన సంఘసభ్యులకు తిరుపతిలోని అనూస్ ప్రాంగణంలో మెప్మా మిషన్ డైరెక్టర్ విజయలక్ష్మి , తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ శిరీష ,అనూస్ సంస్థ యం.డి అనురాధ తో కలిసి శనివారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా మిషన్ డైరెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణకు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్న మరియు ఆసక్తి కలిగిన స్వయం సహాయక సంఘ సభ్యులను ఎంపికచేసి వారు స్వయం ఉపాధి పొందేలా శిక్షణలను నిర్వహించడమౌతుందని తెలిపారు అలాగే ఆమె మరింత వివరంగా మాట్లాడుతూ మహిళలకు సుస్థిర జీవనోపాధి కల్పించటమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, అందుకు గాను పట్టణ ప్రగతి యూనిట్లు, ఆహా క్యాంటీన్లు, జగనన్న మహిళా మార్ట్ లు, జగనన్న ఈ - మార్ట్ లు, బ్యూటీషియన్ కోర్స్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించుట జరగుచున్నదని, ఈ అవకాశాన్ని మహిళలందరూ వినియోగించుకొని, మహిళలందరూ ఆర్థిక సుస్థిరత సాధించాలని తెలిపారు.మేయర్ శిరీష మాట్లాడుతూ ప్రతి మహిళను లక్షాధికారిని చేయుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆసరా, చేయూత, సున్నావడ్డీ, జగనన్న తోడు వంటి పథకాల ద్వారా ఆర్థిక సహకారం అందిస్తున్నారు మరియు ఆ డబ్బులతో జీవనోపాధి యూనిట్లు ఏర్పాటుచేసి తద్వారా స్వయం ఉపాధి కల్పించుటకు మెప్మా సంస్థ విశేషంగా కృషిచేస్తుందని తెలిపారు. అనూస్ యం.డి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా మహిళలను నిపుణులైన బ్యూటీషియన్లు గా శిక్షణ ఇస్తామని అలాగే విజయవంతంగా శిక్షణ పూర్తయిన వారిని మా సంస్థలో మరియు ఇతర సంస్థలలో ఉద్యోగాలు పొందడంలో సహకారం అందిస్తామని అలాగే సొంతంగా బ్యూటీ పార్లర్ పెట్టుకొనుటకు సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష , అనుస్ సి.ఈ.ఓ.అనురాధ , చిత్తూరు జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధమ్మ , మెప్మా. ఏ.ఓ.రామాంజనేయులు, మెప్మా యస్.యం.యం.లు ఆదినారాయణ,శ్రీనివాస్, తిరుపతి సి.యం.యం.కృష్ణవేణి,తిరుపతి మెప్మా సిబ్బంది ఆర్.పి.లు పాల్గొన్నారు.
అనంతరం రామచంద్ర పుష్కరిణి సమీపంలో మెప్మా మహిళా మార్ట్ ఆధ్వర్యంలో మహిళలు నూతనంగా ఏర్పాటు చేసిన చపాతి మేకింగ్ యూనిట్ ను నగర మేయర్ డాక్టర్ శిరీష చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.

## అధికారుల అండతో నింబోలి అడ్డా బర్కత్ పుర జోరుగా అక్రమ నిర్మాణాలు

**హైదరాబాద్ :** అధికారుల అండతో నింబోలి అడ్డా బర్కత్ పుర జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వెంటనే ప్రభుత్వం స్పందించి అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్న సర్కిల్ 16 అంబర్పేట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ పై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సుదర్శన్ డిమాండ్ చేసారు.అక్రమ నిర్మాణదారులకు పూర్తిగా సహకరిస్తూ అవినీతికి పాల్పడుతూ జిహెచ్ఎంసి నీ బ్రెస్ట్ పట్టిస్తున్న సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్ అవినీతి అక్రమాలకు అంతు లేకుండా పోతుందని ఆయన ఆరోపించారు.అక్రమ నిర్మాణదారులను ఇంటికి పిలిపించుకొని లావాదేవీలు జరిపిస్తున్నాడని, ఏసీబీ అధికారులు విజిలెన్స్ అధికారులు జిహెచ్ఎంసి కమిషనర్ గారు ఇతనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఫోన్ చేస్తే సమాధానం సరిగ్గా ఇవ్వడు దురుసుగా మాట్లాడే శ్రీధర్ టౌన్ ప్లానింగ్ కు ఇతను పనికిరాడని, విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.అంతే కాకుండా కాచిగూడ నారాయణగూడ బాగ్ అంబర్పేట్ అంబర్పేట్ బతుకమ్మ కుంట హిమాయత్ నగర్ నింబోలి అడ్డా బర్కత్ పుర జోరుగా అక్రమ నిర్మాణాలు. జరుగుతున్నాయని పెరోన్నారు.

# పల్లెకి పల్లకి బీజేపీ

**- ఇంటింటికి కమలం**

**- పల్లెకి పోదాం కార్యక్రమం**

**- పాల్గొన్న మండల బీజేపీ శ్రేణులు**

**పరవాడ** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సూచనలతో పల్లె పల్లెకి బీజేపీ ఇంటింటికి కమలం అనే నినాదంతో రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు ద్వారపూడి పరమేశ్వర రావు సూచనలతో బీజేపీ నాయకులు పల్లెకి పోదాం అనే కార్యక్రమంలో భాగంగా ముత్యాలమ్మపాలెం గ్రామంలో ఇంటి ఇంటికి వెళ్లి బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో అమలుజేస్తున్న పథకాలు ప్రజాపాలన గురించి ప్రజలకి కరపత్రాలు ఇస్తూ ప్రధాని మోడీ అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించటం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వెన్నెల నూకరాజు,యువమోచ్చ మోస రామకృష్ణ, బిఎంఎస్ నాయకులు సోమశేఖర్,మండల బూత్ అధ్యక్షులు, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువతి యువకులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణకు సంబదించిన 6,7,8 ఫారంలు తొందరగా పూర్తి చేయాలి



**తిరుపతి :** ఓటర్ల సవరణకు సంబదించిన 6,7,8 ఫారం డిస్పోజ్ ప్రక్రియ త్వరిత గతిన పూర్తి కావాలి అని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం, విజయవాడ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా.. తిరుపతి జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. జి. లక్ష్మీశ, జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్, డిఆర్ఓ పెంచల కిషోర్ తదితర సంబంధిత ఈఆర్వో లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఓటర్ల సవరణకు సంబదించిన ఫారం 6,7,8 డిస్పోజ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి కావాలన్నారు . ప్రతి ఫారం కూడా క్షుప్తంగా పరిశీలించి ఏ పొరబాట్లు లేకుండా చూడాలన్నారు. ఎన్నికల సన్నద్ధతపై అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అవసరం మేరకు ఆర్వోలు, ఏఈఆర్వోలు,నోడల్ ఆఫీసర్ల కొరత లేకుండా జిల్లా ఎన్నికల అధికారులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరిస్తూ.. జిల్లాలో ఓటర్ల సవరణకు సంబంధించిన 6,7,8, ఫారం లు పెండింగ్ లేకుండా చూస్తామని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో, ఎన్నికలు సజావుగా జరిగేలా పూర్తి బాధ్యత వహిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పూర్తి అవగాహన కలిగేలా జిల్లాలో మాస్టర్ ట్రైనింగ్ శిక్షణ జరుగుతుందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమావేశమై. రానున్న సార్వత్రిక ఎన్నికలు- 2024 నిర్వహణ లో భాగంగా సమావేశమై.. జిల్లాలో ఓటర్ల సవరణకు సంబంధించిన 6,7,8 ఫారం పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. త్వరితగతిన ఈ - ఓటరు గుర్తింపు కార్డు జనరేట్, ప్రింటింగ్, డెలివరీ సంబంధించిన పూర్తి పక్రియను సకాలంలో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఆర్వోలు, ఏ ఆర్ ఓ లు కు మాస్టర్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 13 వ తేది నుంచి మార్చి1వతేది వరకు జరగనున్నదని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంకు సంబంధించిన పూర్తి బాధ్యతగా నోడల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలి అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో కనీస వసతులు ఉండేలా చూడాలని ర్యాంపు ఏర్పాటు, తగినంత మరుగుదొడ్లు, త్రాగు నీటి ఏర్పాటు, నెట్వర్క్ సంబంధిత కనెక్టివిటీ సక్రమంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవీఎం నోడల్ అధికారి కోదండ రామిరెడ్డి, ఆర్వోలు నిషాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, డిప్యూటీ కలెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్ఛాపురంలో గంజాయి స్వాధీనం

**ఇచ్ఛాపురం** ఇచ్ఛాపురం: శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం పట్టణ పోలీసులు 72కిలోల గంజాయిని పట్టుకున్నారు. ఈమేరకు ఇచ్ఛాపురం పట్టణ పోలీసుస్టేషన్లో ఇచ్ఛాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇమ్మన్యుయల్ రాజు పత్రికసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒరిస్సా నుండి ఆంధ్రకు అక్రమంగా తరలిస్తున్న 72కిలోల గంజాయిని పట్టుకున్నట్లు తెలిపారు. ఒరిస్సా నుండి ఆంధ్రకు రైలులో గంజాయిని తరలిస్తున్న ఉత్తరగౌడ, ఉష భుయాన్, రంజు గుమంగో, పింకీ అనే వారినుండి విశ్వాసనీయ వర్గాల సమాచారం మేరకు దాడులు జరిపి ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ ఆవరణలో గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరికి సహాయం అందించిన ఇద్దరు రైల్వే పోలీసులను అదుపులోకి తీసుకున్నట్లుగా వీరిని ఇచ్ఛాపురం న్యాయస్థానంలో హాజరుపరుస్తున్నట్లుగా తెలిపారు. అక్రమంగా గంజాయిని తరలించి, విద్యార్థులు, యువత భవిష్యత్తును నాశనం చెయ్యాలని చుస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ సత్యనారాయణ, రూరల్ ఎస్ఐ లక్ష్మణ, కవిటి ఎస్ఐ రాము పాల్గొన్నారు.

# సైకో ప్రభుత్వం పోవాలి.

**- జనసేన - టీడీపి కూటమి గెలవాలి**

**- రాబోయేది జనసేన - టీడీపీ కూటమి ప్రభుత్వమే.**

**- ప్రజా సంక్షేమమే పవన్ కళ్యాణ్ లక్ష్యం**

**- జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పీఏసీ సభ్యులు,**

**- కొణిదెల నాగబాబు.**



**అనకాపల్లి** వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో జనసేన - టీడీపి కూటమి ప్రభుత్వమే అధికారంలోకి రానున్నదని, ప్రజల సంక్షేమమే పవన్ కళ్యాణ్ లక్ష్యం అని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, పీఏసీ సభ్యులు కొణిదెల నాగబాబు అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా ఆయన అనకాపల్లి పార్టీ కార్యాలయంలో శనివారం జన సైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనకాపల్లిని పట్టి పీడిస్తున్నవి ప్రధానంగా దోమలు, వైసీపీ నాయకులు అని సిగ్గు, యగ్గు వదిలేసి రోడ్ల పై గుండాల్లాగ వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో ఏం అభివృద్ధి చేసారు అని ప్రజలను ఓట్లు అడుగుతారని అన్నారు. జన సైనికులకు పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రశ్నించడం నేర్పారని, మీ దగ్గరకు ఓట్లు అడగడానికి వచ్చే వైసీపీ నాయకులను ఈ ఐదేళ్ళలో ఏం అభివృద్ధి చేసారని ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని అన్నారు. తిరుపతి వెంకన్న లడ్డూ ప్రసాదం తయారీలో అనకాపల్లి బెల్లం వాడేవారని దానిని కూడా వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీను తిరిగి ప్రారంభించక పోగా అమ్మకానికి పూనుకున్నారని, ఫ్యాక్టరీ పై ఆధారపడిన లక్షలాది మంది రైతుల పొట్ట కొడుతున్నారని అన్నారు. మీ అనకాపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పేరు నేను ఉచ్చరించడానికి కూడా ఇష్టపడటం లేదని, ఇలాంటి మంత్రిని నేను ఎక్కడా చూడలేదని ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రిగా ఉంటూ అనకాపల్లికి ఎన్ని పరిశ్రమలు తీసుకువచ్చారు చెప్పాలని అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోని ఇంత నీచమైన, నికృష్టమైన, బఫూన్ ప్రభుత్వం లేదని ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే దొరికిందని, ఒక్క అవకాశం అంటూ రాష్ట్రాన్ని దోచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గంజాయి వ్యాపారం ఎక్కువైపోయిందని ఉమ్మడి విశాఖ జిల్లా లోనే ఎక్కువ ఉత్పత్తి అవుతుందని అందులో ఇక్కడ మంత్రికి కూడా వాటా ఉందని తెలిసిందని అన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐరన్ హ్యాండ్ తో గంజాయి వ్యాపారాన్ని పెకిలిస్తామని అన్నారు. లా అండ్ ఆర్డర్ ను ఖచ్చితంగా అమలు చేస్తామని, ఆక్రమణలు, కబ్జాలు వాడితో సహా జరిమానా వేసి మరీ వసూలు చేస్తామని హెచ్చరించారు. జగన్ అద్భుతమైన నటుడు అని, పచ్చి అబద్ధాలు కొరు అని భూ ప్రపంచంలో అంతడి వాడు మరొకడు లేదని అన్నారు. ప్రతి ఒక్కరికీ విద్యా వైద్యం ఉచితంగా ఇవ్వడం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లక్ష్యమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యారావు, ఉత్తరాంధ్ర జిల్లాల రాజకీయ వ్యవహారాల కమిటీ ఇంచార్జి సుందరపు వెంకట సతీష్, అనకాపల్లి నియోజకవర్గ ఇంచార్జి పరుచూరి భాస్కరరావు, అర్బన్ ప్రెసిడెంట్ వంశీ కృష్ణ యాదవ్, రూరల్ జిల్లా ప్రెసిడెంట్ పంచకర్ల రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతు బంధు నిబంధనల్లో మార్పు

**- రైతు బంధుపై బడ్జెట్‌లో కీలక ప్రకటన**

**- నిబంధనల్లో మార్పు, నిజమైన అర్హులకే సాయం**

**- పథకాన్ని పున:సమీక్ష చేస్తామని ప్రకటించిన మంత్రి**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. నిజమైన అర్హులకే రైతు బంధు ఇస్తామని శాసనసభ వేదికగా స్పష్టం చేసింది. శనివారం (ఫిబ్రవరి 10) తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క 'రైతు భరోసా' ప్రకటనపై కీలక ప్రకటన చేశారు. గత ప్రభుత్వం ప్రారంభించిన రైతు బంధు పథకం కింద అసలు రైతుల కంటే పెట్టుబడిదారులు, అనర్హులే ఎక్కువ లాభం పొందారని మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. సాగు చేయని, సాగు చేయడానికి పనికిరాని కొండలు, గుట్టలు.. ఆఖరికి రోడ్లు ఉన్న స్థలానికి కూడా రైతుబంధు సాయం ఇచ్చారని చెప్పారు.

### ఎకరాకు రూ.15,000.. కౌలు రైతులకు కూడా

రైతు బంధులో అక్రమాలను గుర్తించిన నేపథ్యంలో ఈ పథకం నిబంధనలను పున:సమీక్ష చేసి నిజమైన అర్హులకే 'రైతు భరోసా' కింద పెట్టుబడి సాయం అందిస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. రైతు భరోసా కింద ఎకరాకు 15,000 రూపాయలు చొప్పున పెట్టుబడి సాయం అందించేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా కింద పెట్టుబడి సాయాన్ని ఇస్తామని తెలిపారు. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. 'రైతుబంధు పథకం ముఖ్య ఉద్దేశం రైతుకు పెట్టుబడి సాయం అందించడం. రైతుకు సాయం అందించడం అనేది ప్రశంసించదగిన విషయమే. కానీ, పెట్టుబడిదారులు, బడా రియల్ ఎస్టేట్ కంపెనీలు కొనిపెట్టుకున్న వేలాది ఎకరాలకు కూడా రైతుబంధు కింద సాయం అందింది. ఇది అక్రమం. ఇచ్చిన జీవోకు విరుద్ధంగా పథకాన్ని వర్తింపజేయడం అనేది గత ప్రభుత్వానికే సాధ్యం అయ్యింది. నిబంధనలను పున:సమీక్ష చేసి రైతు భరోసా అందిస్తాం' అని మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు.

# జగనన్న పులి కాదు.. పిల్లి

పార్టీ శ్రేణుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంచే పనిలో పడ్డారు. ఈ నేపథ్యంలో గతంలో పోటీకి మొగ్గుచూపని నేతలు సైతం ఇప్పుడు హస్తం గుర్తు మీద పోటీ చేయడానికి ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలోనే అల్లూరి జిల్లా పాడేరు నియోజకవర్గం చింతపల్లిలో వైఎస్ షర్మిల బహిరంగ సభ నిర్వహించారు. చింతపల్లి సభ వేదికగా ఏపీ సీఎం జగన్ మీద షర్మిల మరోసారి విమర్శలు చేశారు. సీఎం జగన్ బీజేపీకి బానిసగా మారారని ఆరోపించారు . సింహం, పులి అని చెప్పుకొనే మీరు బీజేపీ ముందు పిల్లిలా మారిపోయారంటూ సెటైర్లు వేశారు. అలాగే టీడీపీపైనా షర్మిల విమర్శనాస్త్రాలు సంధించారు. ఏపీకి ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు పూర్తికావాలంటే రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. బ్రిటీష్ వాళ్ళను తరిమి తరిమి కొట్టిన వీరుడు మన్యందొర అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిగా.. అల్లూరి బ్రిటీష్ వాళ్లను తరిమికొట్టినట్లు, నియంతలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ హయాంలో 20 లక్షల ఎకరాలకు పోడుపట్టాలు ఇచ్చామని, వాటి ద్వారా రైతులు లోన్లు కూడా తీసుకున్నట్లు షర్మిల గుర్తుచేశారు. వైఎస్ఆర్ హయాంలో వేసిన రోడ్లే ఇప్పటికీ దిక్కు అన్న షర్మిల ఇప్పటి ప్రభుత్వాలకు బాక్సైట్ తవ్వకాల మీద ఉన్న శ్రద్ధ గిరిజనుల అభివృద్ధి మీద లేదని విమర్శించారు. జగనన్న 25 ఎంపీలను ఇస్తే ప్రత్యేక హెూదా తెస్తామన్నారనీ కానీ అధికారంలోకి వచ్చాక చేతకాలేదని తప్పుబట్టారు. ఎన్నికలప్పుడు ఏ పార్టీ డబ్బులు ఇచ్చినా తీసుకోవాలన్న షర్మిల అవి మీడబ్బులే. ఇసుక, బాక్సైట్, లిక్కర్ మాఫియాతో సంపాదించిన డబ్బులే కానీ, ఓటు మాత్రం ఆలోచించి వేయండని సూచించారు.

### వైఎస్ ఆశయ సాధనకు ప్రాజెక్టులు పూర్తి చేయాలిగా జగనన్నా..?

వైఎస్సార్ ఆశయాలు సాధన అంటే జలయజ్ఞం ప్రాజెక్టులు మొత్తం పూర్తి చేయాలి కదా ?, ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలి కదా ?, ఎందుకు జలయజ్ఞం ప్రాజెక్ట్ లను నిర్లక్ష్యం చేశారు? అని ప్రశ్నించారు. జగన్ అన్న ప్రభుత్వంలో వ్యవసాయం దండగా అనిపించేలా చేశాడన్నారు. గిట్టుబాటు ధర లేదు, పంట నష్ట పరిహారం లేదు, సబ్సిడీ పథకాలు పూర్తిగా ఎత్తివేశారని వ్యాఖ్యానించారు. రైతులకు ప్రయోజనం పక్కన పెట్టి వాళ్ళ భూములే కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు లేక యువత కూలి పనులకు పోతున్నారన్నారు.

### బీజేపీపై దండయాత్ర చేయల్సింది పోయి వంగి వంగి దండాలు పెడుతున్నారు

రాష్ట్రానికి హెూదా వచ్చి ఉంటే ఎన్నో పరిశ్రమలు వచ్చేవని ఇక్కడ 25 మంది ఎంపీలు ఉన్నారు గాడిదలు కాస్తున్నారా? అని విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్రాన్ని మోసం చేస్తుంటే ఒక్క రోజు కూడా ఆందోళన చేసింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీ లు రాజీనామా చేసి ఉంటే హెూదా వచ్చి ఉండేది కదా అని నిలదీశారు. బీజేపీ మీద దండయాత్ర చేయాల్సింది పోయి వంగి వంగి దండాలు పెడుతున్నారని ధ్వజమెత్తారు.

### ఉద్యోగాల భర్తీపై ఎన్నికలకు ముందు నిద్ర లేచని కుంభకర్ణుడు జగన్

జగన్ మోహన్ రెడ్డి ఒక కుంభ కర్ణుడని ఎద్దేవ చేశారు. ఎన్నికల ముందు ఉద్యోగాలు అని నిద్ర లేచాడని 25 వేల డిఎస్సి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 6 వేల పోస్టులు వేశారని మండిపడ్డారు. మద్యపాన నిషేదం చేయకపోతే ఓటు అడగను అన్నాడని నిషేదం పక్కన పెడితే సర్కారే మద్యం అమ్ముతుందన్నారు. జగన్ వాగ్ధానాలు అన్ని మద్యం షాపుల్లో బ్రాండ్ పేర్లతో ఉన్నాయని పేర్కొన్నారు. కల్తీ మద్యం అమ్ముతూ జనాలను చంపుతున్నారని ఆరోపించారు. గత 10 ఏళ్లుగా రాష్ట్రానికి రావాల్సిన హక్కులు ఒక్కటి అమలు కాలేదని రాష్ట్ర విభజన హామీలు, రాజధాని నిర్మాణం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తీర్చడమే మా లక్ష్యం

గ్రామీణాభివృద్ధి శాఖకు 40వేల 80కోట్ల రూపాయల వ్యయాన్ని ప్రతిపాదించారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ద్వారా మూసీ ప్రక్షాళలను చేపట్టి పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పనా జోన్ గా మార్చనున్నట్లు ఇందుకు వెయ్యి కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రభుత్వం కట్టుబడి వుందని రాష్ట్రాన్ని మూడు జోన్లుగా ప్రభుత్వం భావిస్తోందని చెబుతూ పురపాలక శాఖ కు 11వేల 692కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. వ్యవసాయ రంగానికి 19వేల 746కోట్ల రూపాయలను కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, గురుకులాల భవన నిర్మాణాలకు 1వెయ్యి 250కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్లు, ఎస్సీ సంక్షేమానికి 21వేల 874కోట్ల రూపాయలు, ఎస్టీ సంక్షేమానికి 13వేల 313కోట్ల రూపాయలను, మైనారిటీ సంక్షేమానికి 2వేల 262కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. బిసి సంక్షేమానికి 8వేల కోట్ల రూపాయలను కేటాయించిన మంత్రి ఇందులో 15వందల 46కోట్ల రూపాయలను గురుకులాల సొంత భవనాలకు ఖర్చు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యారంగంలో ప్రయోగాత్మకంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను ఏర్పాటు చేసేందుకు 5 వందల కోట్లు రూపాయలు సహా విద్యారంగానికి 21 వేల 389 కోట్ల రూపాయలను కేటాయించారు.

విశ్వ విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 5 వందల కోట్ల రూపాయలను కేటాయించారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిధిని 10 లక్షల రూపాయల ఉచిత వైద్యానికి విస్తరించినట్లు వైద్య రంగానికి 11 వేల 5 వందల కోట్ల రూపాయలను కేటాయించినట్లు చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలుకు ఈ బడ్జెట్ లో 2 వేల 418 కోట్ల రూపాయలను ప్రతిపాదలను కేటాయించినట్లు మొత్తంగా 16 వేల 825 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రి 7 వేల 740 కోట్ల రూపాయలను ప్రతిపాదించారు. నీటిపారుదల శాఖకు 28 వేల 24 కోట్ల రూపాయలను కేటాయించారు. ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టును పూర్తి చేసి ఎగువ ఆదిలాబాద్ లాంటి జిల్లాలకు సాగునీరు ఇచ్చేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, కృష్ణా గోదావరి జలాల్లో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడి తీరుతామని చెప్పారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**తాడేపల్లిగూడెం** ఆడ పిల్లలకు బాల్య వివాహాలు చేయరాదని చట్టరీత్యా నేరమని , బాల్య వివాహాలు చేసిన వారిని ప్రభుత్వం చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు , ప్రభుత్వ సబ్ డివిజన్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు రొక్కాల నాగ బుజ్జి అన్నారు. శనివారం ఆచంటలో ఆదర్శ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో బాల్య వాహల పై అవగాహన సదస్సు పి . యేసు రత్నం అధ్యక్షతన జరిగింది. రొక్కాల నాగ బుజ్జి మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన నిబంధన ప్రకారంగా ఆడపిల్లలకు 18 సంవత్సరములు నిండిన తర్వాత , పురుషులకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహాలు చేయాలని అన్నారు. యేసు రత్నం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలను బాగా చదివించాలని తెలిపారు.

# జీవితఖైదు అంటే జీవితాంతం జైలేనా.?

దీనిపై స్పందన తెలియజేయాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలోనే యావజ్జీవ శిక్షకు సరైన నిర్వచనం కోరుతూ దాఖలైన పిటిషన్ పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకరించింది. 2006, 2007లలో తీహార్ జైలు బయట ముగ్గురిని హత్య చేసిన కేసులో చంద్రకాంత్ ఝా అనే వ్యక్తి దోషిగా తేలడంతో అతనికి కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. ఈ క్రమంలోనే జీవితఖైదు గురించి సుప్రీంకోర్టును ఆశ్రయించిన చంద్రకాంత్ ఝా.. ఈ యావజ్జీవ కారాగార శిక్ష గురించి ప్రశ్నించారు. ఈ జీవిత ఖైదు అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా లేక సీఆర్‌పీసీ సెక్షన్ 432 ని ఉపయోగించుకుని ఆ శిక్షను తగ్గించడం లేదా రెమిషన్ మంజూరు చేయడం చేయొచ్చా అనే విషయాన్ని స్పష్టం చేయాలంటూ సుప్రీంకోర్టులో చంద్రకాంత్ ఝా పిటిషన్ దాఖలు చేశారు. చంద్రకాంత్ ఝా పిటిషన్‌పై స్పందన కోరుతూ జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ద్వి సభ్య ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. లాయర్ రిషి మల్హోత్రా ద్వారా దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో ఐపీసీ సెక్షన్లు 302, 201 కింద తనకు శిక్ష విధించినట్లు చంద్రకాంత్ ఝా తెలిపారు. మూడు హత్యలకు సంబంధించిన కేసుల్లో తనకు ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు గతంలో యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించిందని పిటిషనర్ పేర్కొన్నారు. ఐపీసీలోని సెక్షన్ 302, 201 శిక్షలను స్పష్టంగా పేర్కొందని ఒకటి మరణ శిక్ష, రెండోది యావజ్జీవ కారాగార శిక్ష అని చంద్రకాంత్ ఝా తెలిపారు. ఈ రెండు మినహా మరే ఇతర శిక్షను ఇందులో పేర్కొనలేదని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే యావజ్జీవ కారాగార శిక్షను జీవితాంతం వరకు అని పేర్కొంటే అది దోషిగా ఆ వ్యక్తి ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్టేనని పిటిషన్ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు రెమిషన్ కింద అందించే శిక్ష తగ్గింపు అవకాశాలను వారికి దక్కకుండా చేయడమేనని పేర్కొన్నారు. దీనిపై స్పందన తెలియజేయాలంటూ ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది.

# నిరవధికంగా వాయిదాపడిన పార్లమెంటు ఉభయ సభలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు శనివారంతో ముగిశాయి. 17వ లోక్ సభకు ఇవే చివరి సమావేశాలు. త్వరలో లోక్ సభ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. సమావేశాలకు చివరి రోజు కాగా, స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, ఈ ఐదేళ్లలో లోక్ సభలో మొత్తం 222 బిల్లులు ఆమోదం పొందినట్టు వెల్లడించారు.

అధికార పార్టీ సభ్యులు, విపక్ష సభ్యులు అని తేడా లేకుండా అందరినీ సమానంగా చూశానని స్పష్టం చేశారు. అయితే, సభా మర్యాదలు, గౌరవం కాపాడేందుకు కొన్ని పర్యాయాలు కఠినంగా వ్యవహరించాల్సి వచ్చిందని తెలిపారు. ఇక ప్రధాని నరేంద్ర మోదీ లోక్ సభలో అయోధ్య రామ మందిరం తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రసంగించారు. కరోనా వంటి సంక్షోభం కారణంగా అనేక సమస్యలను ఎదుర్కొని నిలబడ్డామని తెలిపారు.

జీ20 సదస్సును ఘనంగా నిర్వహించడంతో అంతర్జాతీయంగా భారత్ ప్రతిష్ఠ మరింత పెరిగిందని అన్నారు. నూతన పార్లమెంటు భవనాన్ని నిర్మించుకున్నామని, సెంగోల్ (రాజదండం)ను మార్గదర్శంగా స్థాపించుకున్నామని వివరించారు. ఆర్టికల్ 370 రద్దు చేశామని, తద్వారా రాజ్యాంగ నిర్మాతల ఆత్మకు శాంతి చేకూరిందని మోదీ వివరించారు. ఈ పదవీకాలంలో పార్లమెంటులో చేసిన అనేక సంస్కరణలు దేశ గతిని మార్చే అంశాలుగా నిలిచిపోయాయని అన్నారు. రిఫార్మ్, పెర్ఫార్మ్, ట్రాన్స్ ఫార్మ్ అనే మూడు సూత్రాల ప్రాతిపదికగా ముందుకెళుతున్నామని, గత పదేళ్లలో దేశంలో ఉత్పాదకత పెరిగిందని చెప్పారు. వచ్చే 25 ఏళ్లు భారత్ ప్రస్థానంలో ఎంతో కీలకంగా నిలుస్తాయని, భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు.

# ఖర్చయిపోతున్న వైసీపీ కొత్త సమన్వయకర్తలు

సమర్పించుకోకపకోతే ముందుకు రావడం లేదు. ఇలా సొంత క్యాడర్ కూ లక్షల్లో పంచాల్సి రావడంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని అంటున్నారు.

### స్థానిక నేతలకు కడపలోనూ డబ్బులు పంపిణీ చేసినట్లు వార్తలు

ఇలాంటి వారందరికీ కడప జిల్లా రోల్ మోడల్‌గా ఒక రేటు ఫిక్స్ చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఆ ఫార్ములా ప్రకారం వైసీపీ అసంతృప్త క్యాడర్‌కు ప్యాకేజీకే పది కోట్ల వరకూ పంచాల్సి వస్తోందని పేరు రాయడానికి ఇష్టపడని రాయలసీమ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాపోయారు. ఇక ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు భారీగా ఓటర్లకు డబ్బు పంచుతారనే ప్రచారం జరిగిపోయింది. సోషల్ మీడియా పుణ్యమా అని ఓటుకు జగన్ ఐదువేలు పంచుతాడనే వార్త పల్లెపల్లెకు చేరింది. ఐదు వేలు కాకపోయినా 2 వేలు అయినా పంచాల్సిన దుస్థితి దాపురించింది. నియోజకవర్గంలో కనీసం లక్షా 20 వేల మంది ఓటర్లకి 2 వేల చొప్పున పంచాల్సి ఉంది. దీనికి అదనంగా బూత్ కన్వీనర్లు, ఎన్నికల ఏజెంట్లు, పోలింగ్ సామాగ్రి ఖర్చు ఉండనే ఉంటుంది. ఏతావాతా వీటికి 30 కోట్ల రూపాయల వరకూ ఖర్చు చేయాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

### ఇక ఎన్నికల ప్రచారం ప్రారంభించినట్లే

సమన్వయకర్తగా నియమించిన తర్వాత రోజు నుంచి ప్రజల్లోకి వెళ్తున్నారో లేదో పార్టీ హైకమాండ్ ట్రాక్ చేస్తోంది. దీంతో అభ్యర్థి ఇంటికి రోజూ వందలమంది మంది పార్టీ నాయకులు, కార్యకర్తలను మెయిన్ టెయిన్ చేయాల్సి వస్తోంది. వారికి కాఫీలు, టీలు, నాన్‌వెజ్ భోజనాలు కోసమే రోజూ లక్ష రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక గుళ్లు, మసీదులు, చర్చిల నిర్మాణం చందాలతోపాటు, కార్యకర్తల ఇబ్బందులు, అనారోగ్యాలు, యాక్సిడెంట్లు, పెళ్లిళ్లు, పేరంటాలు, బర్త్‌డే ఫంక్షన్లు, గిఫ్టులు పేరుతో రోజూ రెండు మూడు లక్షల రూపాయలు వదులుతున్నాయి. వెంట తిరిగేందుకు మనుషులు, వాహనాలు, డీజిల్, లిక్కర్ ఖర్చు తక్కువలో తక్కువ లక్ష రూపాయలు పెట్టాల్సి వస్తోంది.

దీనికితోడు ప్రచార వాహనాలు, హోర్డింగులు, ఫ్లెక్సీలు, వాల్‌పోస్టర్లు, ఆత్మీయ సమ్మేళనాలు, కులసంఘాల మీటింగులు, అసంతృప్త పార్టీ నేతలకు తాయిలాల రూపంలో కనీసం 5 లక్షలు రోజుకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇలా నెలకు కోట్ల రూపాయలు చేతి చమురు వదులుతుంటే, తీరా ఎన్నికల నాటికి చేతిలో డబ్బులు అయిపోతాయేమోనన్న ఆందోళన అభ్యర్థుల్లో వ్యక్తమవుతోంది. తప్పించుకుందామని ఎవరైనా నాలుగైదు రోజులు బయట ప్రాంతానికి వెళుతుంటే, డబ్బులు లేవని, ఎన్నికల్లో ఏం గెలుస్తాడనే దుష్ప్రచారం జరుగుతోంది. దీంతో అధికార పార్టీ అభ్యర్థుల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలా మారింది.

### ఇక అసలు ప్రచారం ప్రారంభమైతే చుక్కలే

వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారంలా మారిన 'సిద్ధం' సభలు ప్రాంతాల వారీగా నిర్వహించారు. తర్వాత జిల్లాల వారీగా నిర్వహిస్తారు. ఈ సభలకు ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కనీసం 20 వేల మంది జనాన్ని తరలించాలన్నది షరతుగా విధిస్తున్నారని సమాచారం. ఏ నియోజకవర్గం నుంచి అయినా టార్గెట్ జనం రాలేదంటే, అక్కడ అభ్యర్థిని మార్చివేస్తామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులు హుకుం జారీ చేసేశారని తెలుస్తోంది.

దీంతో ఒక్కో నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నెత్తిన పిడుగుపడ్డట్టు అయింది. 20 వేల మందిని తరలించేందుకు ఒక్కొక్కరిపై బిర్యానీ, లిక్కర్, ట్రాన్స్‌పోర్టు చార్జీలను కలిసి కనీసం 1000 రూపాయిలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అంటే ఈ సభకు జనం తరలించేందుకు రెండు నుంచి 3 కోట్ల రూపాయలు జిడ్డు వదులుతోంది. అధికార పార్టీ సిద్ధం సభలు వైసీపీ అభ్యర్థులకు మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగా మారాయని వాపోతున్నారు. ఈ పరిస్థితి టీడీపీ నేతలకు లేకపోవడం ఆ పార్టీ నేతలకు కాస్త ఊరట కలిగిస్తోంది.

# అల్లాడి వీరభద్రుడు అలియాస్ బిజెపి బద్ర పార్టీనుంచి డిస్మిస్

**నంద్యాల** నంద్యాల పట్టణంలో అల్లాడి వీరభద్రుడు అలియాస్ బిజెపి భద్ర అసభ్యకరమైన పోస్టులు పెట్టడంతో బిజెపి పార్టీ డిస్మిస్ చేసిందని నంద్యాల ప్రధాన కార్యదర్శి మండ్ల గంగాధర్,నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు.

బీజీపీ బద్రకు బిజెపి పార్టీ కి ఎలాంటి సంబంధం లేదని జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది నెలలుగా బిజెపి బద్రా రాజకీయ నాయకులు,న్యాయవాదులు,పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ,అసభ్యకరమైన పోస్టులు పెడుతూ పార్టీ కి డ్యామేజ్ చేస్తున్నాడని అన్నారు.

ఇలాంటి పోస్టులు చేస్తున్న బద్రాకు మా భారతీయ జనతా పార్టీ కి ఎలాంటి సంభందం లేదని ఎస్పీకి పిర్యాదు చేశామని అన్నారు. ప్రజలు,కార్యకర్తలు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కసెట్టి చంద్రశేఖర్, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ కార్పొరేటర్లకు అండగా బీఆర్ఎస్

సంక్షేమ కార్యక్రమాల అమలుపైన దృష్టి పెట్టకుండా, కేవలం ప్రజలను తప్పు దోవ పట్టించే అటెన్షన్ డైవర్షన్ ప్రయత్నాలను ప్రజలు ఎక్కువ రోజులు నమ్మరని స్పష్టం చేశారు.

### కార్పొరేటర్ల వల్లే గ్రేటర్‌లో బీఆర్ఎస్ విజయం

ఎమ్మెల్యే టికెట్లు ఆశించి రాజకీయ కారణాలతో అవకాశం రాకున్నా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశారని కార్పొరేటర్లను కేటీఆర్ ప్రశంసించారు. ప్రతి ఒక్క కార్పొరేటర్, పార్టీ శ్రేణులు చేసిన కృషి వల్లనే ఈరోజు హైదరాబాద్ నగరంలో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయగలిగిందన్నారు. గత పది సంవత్సరాలలో ప్రతిరోజు పార్టీ కార్పొరేటర్లు ప్రజల్లో నిలబడి మరీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేలా చూశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశాలతో నగర అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తుంది. జీహెచ్ఎంసీ పాలకవర్గం బాధ్యతలను నిర్వహించడంలో ఇబ్బందులకు గురిచేస్తుందని ప్రజా పాలన అని చెబుతున్న కాంగ్రెస్ పార్టీ జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశం జరగకుండా, స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికలు కాకుండా ఆపుతుందని విమర్శించారు. రాజ్యాంగం ఏర్పాటు చేసిన ఐదు అంచెల పరిపాలన వ్యవస్థలో భాగంగా ఏర్పాటైన స్థానిక ప్రభుత్వం జీహెచ్ఎంసీ అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ చట్టం ప్రకారం ఉన్న విస్తృత అధికారాలను ఉపయోగించుకుని రాష్ట్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను ఎదుర్కొనే ప్రయత్నం చేయాలని జీహెచ్ఎంసీ పాలకమండలి మరియు ప్రజల చేత ఎన్నికైన కార్పొరేటర్లు తమకున్న అధికారులను ఉపయోగించుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### కార్పొరేటర్లకు అండగా బీఆర్ఎస్

అధికారంలో ఉన్న, లేకున్నా తమ తమ డివిజన్లో ప్రజలతో కలిసి పని చేద్దామని మాజీ మంత్రి తలసాని పిలుపునిచ్చారు. పది సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం అద్భుతంగా నగరాన్ని అభివృద్ధి చేసిందన్నారు. అన్ని రంగాల్లో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించిందని ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ పాలన పైన ప్రజల అసంతృప్తి నెలకొందన్నారు. పార్టీ కార్పొరేటర్ల వెంట, జీహెచ్ఎంసీ పార్టీ శ్రేణుల వెంట మొత్తం పార్టీ నిలబడుతుంది అధికారులు, ప్రభుత్వం ఒత్తిడికిలోనై గతంలో ఇచ్చిన నిధులను, పనులు చేయడం లేదు. ఈ కక్షపూరిత విధానంపైన ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొచ్చి మన ప్రజలకు డివిజన్లో అవసరమైన కార్యక్రమాలు అమలు అయ్యేలా చేద్దామని సలహా ఇచ్చారు.

### అధికారులు సహకరించడం లేదన్న మేయర్

జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశాన్ని హైదరాబాద్ ప్రజల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అజెండా కోసం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడి మేరకు అధికారులు ప్రజాప్రతినిధులకు సహకరించడం లేదని మేయర్ విజయలక్ష్మి ఆరోపించారు. అధికారుల ఒత్తిడిని, వారి పరిమితులను అర్థం చేసుకోగలుగుతాం కానీ ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి నగర అభివృద్ధిని అడ్డుకోవద్దని కోరారు. స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికలు, జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించే అంశాన్ని నిర్ణయించడం కోసమే ముఖ్యమంత్రిని కలిశానని ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి గారికి కూడా చాలా స్పష్టంగా చెప్పానన్నారు. ఒక సాధారణ కార్పొరేటర్ గా ఉన్న నన్ను, మేయర్ గా అవకాశం ఇచ్చి గొప్ప గౌరవమిచ్చిన పార్టీకి జీవితాంతం నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# రైతులకు "మొండి చెయ్యే"

మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం అనంతరం అసెంబ్లీలో మీడియా పాయింట్ వద్ద హరీష్ రావు మాట్లాడారు. 'రాష్ట్రంలో కోటి 50 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వీళు (కాంగ్రెస్) చెప్పినట్లు ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలంటే, రైతు భరోసాకే రూ. 22,500 కోట్లు కావాలి. ఇక రుణమాఫీకి 40,000 కోట్ల రూపాయలు అవసరం. బడ్జెట్‌లో 4 రూపాయలు కూడా కేటాయించలేదు. బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయించిన మొత్తమే రూ. 19,000 కోట్లు. అందులో రూ. 3 వేల కోట్లు సిబ్బంది వేతనాలు, ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం వెళుంది. అంటే, మిగిలేది 16 వేల కోట్లు. రైతుల కోసం ప్రకటించిన పథకాలన్నింటినీ అమలు చేయాలంటే మొత్తం రూ. 82 వేల కోట్లు అవసరం. 16 కోట్లు కేటాయిస్తే, అవన్నీ ఎలా అమలు చేస్తారు?' అని హరీష్ రావు ప్రశ్నించారు.

### బోనస్‌ను బోగస్ చేశారు

కౌలు రైతులకు కూడా రైతు బీమా వర్తింపజేస్తామని కాంగ్రెస్ చెబుతోందని, అది అమలు చేయాలంటే రూ. 2 వేల కోట్లు ఖర్చవుతుందని హరీష్ రావు లెక్కలు చెప్పారు. వరి సహా కాంగ్రెస్ ప్రకటించిన అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలంటే మరో 15 వేల కోట్ల రూపాయలు కావాలన్నారు. 'బోనస్‌ను బోగస్ చేశారు' అంటూ విమర్శలు గుప్పించారు.

# గెలుపే లక్ష్యంగా మూడంచెల వ్యూహం

ఇప్పటికే చుట్టేస్తున్నారు. ఈ నేపథ్యంలో జనసేనాని కూడా రంగంలోకి దిగారు. ఫిబ్రవరి 14 నుంచి పవన్ కళ్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల పర్యటనకు వెళ్లనున్నారు. ఈ విషయాన్ని జనసేన పార్టీ వెల్లడించింది. పవన్ కళ్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 14వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ పర్యటన సాగుతుంది. తొలి రోజు భీమవరంలో పవన్ కళ్యాణ్ వివిధ సమావేశాలలో పాల్గొంటారు. ఆ తర్వాత అమలాపురం, కాకినాడ, రాజమండ్రిలలో జరిగే సమావేశాలకు హాజరవుతారు. ఈ పర్యటనలో భాగంగా పార్టీ ముఖ్య నాయకులు, స్థానికంగా ఉన్న క్రియాశీలక కార్యకర్తలు, ప్రముఖులతో పవన్ కళ్యాణ్ భేటీ అవుతారు. అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులతో భేటీ కానున్న జనసేనాని.. వచ్చే ఎన్నికల్లో సమన్వయంతో ఎలా ముందుకెళ్లాలనే దానిపై వారితో చర్చించనున్నారు. నియోజకవర్గాల స్థాయిలో ఇరు పార్టీల నాయకులు, శ్రేణుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పాటు, పొత్తు ఫలితాల లక్ష్యంగా భేటీలు జరుగుతాయని జనసేన వెల్లడించింది. మరోవైపు పవన్ కళ్యాణ్ పర్యటనలు మూడు దశలుగా నిర్వహించాలని జనసేన నిర్ణయించింది. తొలి దశలో ముఖ్య నాయకులతో పవన్ కళ్యాణ్ భేటీ అవుతారు. రెండో దశలో క్రియాశీలక కార్యకర్తలు, మహిళల సమావేశాలలో పాల్గొంటారు. ఇక మూడో దశలో ఎన్నికల ప్రచారం చేపడతారు. అయితే ఎన్నికల ప్రచారం చేపట్టేనాటికి మూడుసార్లు ఆయా ప్రాంతాలను చుట్టేసే లక్ష్యంగా జనసేనాని పర్యటనల షెడ్యూల్‌ను జనసేన ఖరారు చేస్తోంది. ఇందులో భాగంగా ఉభయ గోదావరి జిల్లాల పర్యటన అనంతరం ఇతర ప్రాంతాలకు సంబంధించిన పర్యటనలను ఖరారు చేసేందుకు జనసేన పార్టీ ప్రచార కమిటీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.

# 6 గ్యారంటీల అమలు సాధ్యం కాదు

పంట బీమాకు నిధుల ప్రస్తావనే లేదని అన్నారు. రైతుబీమా, వడ్డీ లేని రుణాల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీకి ఎన్ని నిధులు కేటాయించారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలకు సంబంధించి కేటాయింపులు జరపలేదని, సాగునీటి ప్రాజెక్టుల కోసం బడ్జెట్‌లో కేటాయించిన రూ.28 వేల కోట్లు సరిపోవని అన్నారు. బీసీల సంక్షేమానికి కేవలం రూ.8 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, దీని ద్వారా బీసీలను మోసం చేశారని కిషన్ రెడ్డి విమర్శించారు. బడ్జెట్‌ను చూస్తే ఆరు గ్యారెంటీల్లో రైతులకు ఇచ్చిన గ్యారెంటీ అమలు కానట్లేనని కిషన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో అసలు పస లేదని ఆరోపించారు. ఇదొక చెత్త బడ్జెట్ అని తీవ్ర విమర్శలు చేశారు. అటు బడ్జెట్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా విమర్శలు కురిపించారు. 420 హామీలకు రూ.57 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, 60 రోజుల కాంగ్రెస్ పాలన అయోమయంగా ఉందని అన్నారు. మహాలక్ష్మి పథకానికే రూ.50 వేల కోట్లు అవసరం అవుతుందని, రైతుబంధు, ఆసరా, రుణమాఫీకి నిధులు ఎలా తెస్తారో చెప్పలేదన్నారు. రాజకీయ దురద్దేశాలతో హైదరాబాద్ అభివృద్ధిని ఆపే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని, అభివృద్ధి దెబ్బతింటే రాష్ట్రానికి రాబడి, రెవెన్యూ తగ్గే ప్రమాదముందని హెచ్చరించారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో హైదరాబాద్ బీఆర్ఎస్ కార్పొరేటర్లతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బడ్జెట్‌పై మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం కోసం దరఖాస్తు చేసుకున్న మహిళలకు ఇవ్వాల్సిన మొత్తం 50 వేల కోట్లపైనే ఉంటుందని, వీటిపై బడ్జెట్‌లో క్లారిటీ ఇవ్వలేదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బడ్జెట్ నిరాశజనకంగా ఉందని, సీఎం రేవంత్ బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల అమలు సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చారని, అది నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ జల హక్కులను కృష్ణా బోర్డుకు అప్పగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ 13వ తేదీన నల్లగొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. కాగా బడ్జెట్‌పై ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన హామీలకు నిధులు కేటాయించలేదని ఆరోపిస్తున్నాయి. ఈ విమర్శలకు కాంగ్రెస్ కూడా కౌంటర్ ఇస్తోంది. ఇది మధ్యంతర బడ్జెట్ మాత్రమేనని, ఏప్రిల్‌లో పూర్తిస్థాయి బడ్జెట్ ఉంటుందని చెబుతోంది. ప్రతిపక్షాలు ఏదో ప్రభుత్వాన్ని తప్పుబట్టాలని విమర్శలు చేస్తున్నాయని హస్తం పార్టీ వర్గాలు చెబుతున్నాయి.



# సితార పేరుతో నకిలీ ఇన్‌స్టా

**- పోలీసలకు ఫిర్యాదు చేసిన మహేశ్ కుటుంబం**

సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కుమార్తె సితార పేరుతో కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నారు. సితార ఘట్టమనేని పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ ఖాతాలు తెరిచి ఇన్వెస్ట్‌మెంట్, ట్రేడింగ్ లింకులు పలువురికి పంపుతున్నట్లు జీఎంబీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గుర్తించింది. ఇటువంటి వాటిని నమ్మొద్దని ఆ సంస్థ సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. దీనికి సంబంధించి మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సెలబ్రిటీల పేరుతో ఇలాంటి లింకులు వస్తే అప్రమత్తంగా ఉండాలని జీఎంబీ సంస్థ సూచించింది. సితార గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో ఎంతో యాక్టివ్‌గా కనిపించే ఆమె సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా ఉంటుంది. అప్పుడప్పుడు తన తండ్రి పాటలకు స్టెప్పులేస్తూ సందడి చేస్తుంటుంది. తాజాగా గుంటూరు కారం చిత్రం నుంచి దమ్ మసాలా సాంగ్‌తో అలరించింది.

# మెగాస్టార్‌కు గవర్నర్ అభినందనలు



టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఘనంగా సన్మానించారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక పద్మవిభూషణ్ వరించిన సందర్భంగా చిరంజీవికి రాజ్‌భవన్‌లో సన్మాన కార్యక్రమం జరిగింది. తన సతీమణి సురేఖతో కలిసి రాజ్‌భవన్ వచ్చిన చిరంజీవి గవర్నర్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గవర్నర్ దంపతులు చిరంజీవికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రద్ధాదాస్ అందాల ఆరబోత



అటు హిందీలోనూ, ఇటు దక్షిణాదిలోనూ బిజీగా వున్న నటీమణుల్లో శ్రద్ధ దాస్ ఒకరు. 2008లో 'సిద్ధు ఫ్రమ్ శ్రీకాకుళం' అనే తెలుగుసినిమాతో వెండితెరపైకి ఆరంగేట్రం చేసిన శ్రద్ధ దాస్ ఇప్పటివరకు సుమారు 40 సినిమాలకిపైగా వివిధ భాషల్లో చేసింది. అందులో ఎక్కువగా దక్షిణాదికి చెందినవే. సినిమాలతో పాటుగా శ్రద్ధ కొన్ని వెబ్ సిరీస్ లలో కూడా నటించింది. మాస్ కమ్యూనికేషన్ లో డిగ్రీ పూర్తి చేసిన శ్రద్ధ దాస్ ఎప్పుడూ సామజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ తన అభిమానులకి అప్పుడప్పుడు స్పెషల్ ఫోటోషూట్ చేస్తూ కనువిందు చేస్తూ ఉంటుంది. ముంబైలో పుట్టి, అక్కడే పెరిగిన శ్రద్ధ దాస్ తల్లిదండ్రులు బెంగాల్ కి చెందిన వారు. అందుకే చిన్నప్పుడు ఎక్కువగా బెంగాల్ వెళుతూ ఉండేదానిని అని చెపుతూ ఉంటుంది శ్రద్ధ దాస్.

# భూతద్ధం భాస్కర్ నారాయణ పాత్రలో శివ




టాలీవుడ్ యువ నటుడు శివ కందుకూరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'భూతద్ధం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాకు పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తుండగా.. స్నేహాల్, శశిధర్, కార్తీక్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మార్చి 31వ తేదీన ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇక విడుదల తేదీకి ఇంకా నెల రోజులు ఉండగా ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రబృందం. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు ట్రైలర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. కర్నాటక ఆంధ్ర బోర్డర్‌లో జరిగిన వరుస హత్యల ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ హత్యలు ఎవరు చేశారు అని కనిపెట్టే డిటెక్టివ్ భాస్కర్ నారాయణ పాత్రలో శివ కందుకూరి నటిస్తున్నాడు. క్రైమ్ థ్రిల్లర్‌గా రానున్న ట్రైలర్ ప్రస్తుతం యుట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఈ సినిమాలో రాశి సింగ్ కథానాయికగా నటిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు.

# దేవర చిత్రంలో శృతి మరాటే

టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న తాజా చిత్రం 'దేవర'. కొరటాల శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి గారలపట్టి జాన్వీకపూర్ 'దేవర'తో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతుంది. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక ఈ సినిమా రెండు భాగాలుగా రానున్నట్లు మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. పోర్ట్ మాఫియా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీ నుంచి అదిరిపోయే గ్లింప్స్‌ను షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా దేవర పార్టు 1 ముందుగా నిర్ణయించిన ప్రకారం ఏప్రిల్ 5న విడుదల కావడం లేదన్న విషయం తెలిసిందే. సైఫ్ అలీఖాన్‌కు గాయం కావడంతో ఈ మూవీ షూటింగ్‌ను కొద్దిరోజులు నిలిపివేశారు. రీసెంట్‌గా ఈ సినిమా షూటింగ్ మళ్లీ మొదలయినట్లు సమాచారం. ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే జాన్వీ కాకుండా మరో కొత్త కథనాయిక ఈ సినిమా నటిస్తున్నట్లు సమాచారం. ఈ చిత్రంతో మరాఠీ హీరోయిన్ శ్రుతి మరాటే టాలీవుడ్‌కు పరిచయం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై చిత్రయూనిట్ స్పందించాల్సి ఉంది. ఇక మల్టీ లింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# వెన్నెల కిశోర్ హీరోగా చారి 111

టాలీవుడ్ స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'చారి 111'. తమిళ ముద్దుగుమ్మ సంయుక్త విశ్వనాథన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. టీజీ కీర్తికుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా మార్చి 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి కాన్సెప్ట్ టీజర్‌ను విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ట్రైలర్‌ను ఫిబ్రవరి 12న సోషల్ మీడియా వేదికగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఒక పోస్టర్ కూడా విడుదల చేశారు. ఇక ఈ సినిమా కథ విషయానికొస్తే ఓ సీటిలో అనుమానాస్పద ఘటనలు జరుగుతుంటాయి. అవి చేధించే రహస్య గూఢచారి పాత్రలో వెన్నెల కిషోర్ కనిపించనున్నారు. ఇక సీనియర్ నటుడు మురళి శర్మ ఈ సినిమాలో మరో కీలక పాత్ర పోషిస్తున్నారు. కిశోర్ సీక్రెట్ స్పైగా కనిపించనుండగా.. మురళి శర్మ స్పై ఏజెన్సీ హెడ్?గా కనిపించనున్నారు. ఈ సినిమాను బర్కత్ స్టూడియోస్ బ్యానర్‌పై అదితి సోని నిర్మిస్తుంది.



# గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన మిథున్ చక్రవర్తి

బాలీవుడ్ విలక్షణ నటుడు మిథున్ చక్రవర్తి అస్వస్థతకు గురయ్యారు. శనివారం ఉదయం ఆయనకు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం కోల్‌కతాలోని అపోలో ఆసుపత్రి ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్నారు. అయితే ఆయన ఆరోగ్యం విషయంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. బెంగాలీ కుటుంబానికి చెందిన మిథున్ చక్రవర్తి1976లో మృగయా చిత్రంతో కెరీర్ ప్రారంభించిన ఆయన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి చిత్రంతోనే ఉత్తమ నటుడిగా జాతీయ పురస్కారం అందుకున్నారు. ఆయన ఖాతాలో మరో రెండు జాతీయ అవార్డులు కూడా ఉన్నాయి. తెలుగులో 'గోపాల గోపాల' చిత్రంలో లీలాధర స్వామిగా నటించారు. తాజాగా భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రకటించింది.

## రోడ్లపై కూరగాయల విక్రయాలు

# తప్పని ట్రాఫిక్ కష్టాలు

**- వారాంతపు మార్కెట్లలో ఇష్టారాజ్యంగా రోడ్డు కబ్జా చేస్తున్న వ్యాపారులు**
**- సంబంధిత అధికారుల అలసత్వంతో రోడ్లపై జోరందుకున్న వ్యాపారాలు**
**- రోడ్లపై మార్కెట్ల నిర్వహణతో వాహణాల రాకపోకలకు తీవ్ర అసౌక్యం**
**- ఉద్ధేశం మంచిదైనప్పటికి నిర్వహణ లోపంతో నీరుగారిపోతున్న వీది సంతల లక్ష్యం**
**- అడ్డగోలుగా రోడ్లపై తమ వాహణాలను పార్కు చేసి ట్రాఫిక్ సమస్యలు సృష్టిస్తున్న వినియోగదారులు**

**(ఆర్ కె - ప్రశ్న న్యూస్ బ్యూరో)**



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోడ్లపై వారాంతపు కూరగాయల మార్కెట్లు నిర్వహించడంతో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తడంతో స్థానికులు, వాహనదారులు చాలా ఇబ్బందులకు గురవుచున్నారు. పలు కాలనీలలో రహదారులపై వారాంతపు కూరగాయల మార్కెట్ల నిర్వాహణతో ఫుట్ పాత్ లను వదిలేసి ఏకంగా రోడ్లపై కూరగాయలు, పండ్ల బండ్లు, చిన్న చిన్న దుకాణాలను ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేస్తు ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్నారు. ఒక్కొక్క రోజు రహదారులపై ఈ మార్కెట్ల నిర్వహణతో ఆ రోడ్డున వెళ్లాలంటే వాహనాదారులు తీవ్రమైన ట్రాఫిక్ జామ్ తో జంకుతున్నారు. తై మార్కెట్ల వద్ద వినియోగదారులు తమ వాహణాలను రోడ్లపైనే నిలిపి బేరసారాలు చేస్తుండడంతో రోడ్లపై రాక పోకలకు తీవ్ర అంతరాయంగా మారడమే కాక రోడ్డు ప్రమాధాలకు కారణంగా మారుతుంది. వారాంతపు వీధి మార్కెట్ల నిర్వాహణ విషయంలో మున్సిపల్ అధికారుల, ట్రాఫిక్ పోలీసుల అలసత్వం మూలంగా రోడ్లపై వ్యాపారాలు జోరందుకున్నాయి. వారాంతపు వీధి మార్కెట్ల నిర్వాహణ కోసం వ్యాపారులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వక పోవడమే ప్రధాన కారణం. దీంతో కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, మొదలైన వాటిని విక్రయించే వ్యాపారులు రోడ్లను కబ్జాచేసి తమ వ్యాపారాలను దర్జాగా నిర్వహిచుకోవడం గమనార్హం. ఇప్పటికే విశ్వనగరంగా దూసుకుపోతున్న మన హైదరాబాద్ మహనగరంలో రోజు రోజుకు ట్రాఫిక్ సమస్య తీవ్ర ఇబ్బందికరంగా మారి రోడ్లన్ని వాహనాల పార్కింగ్ స్థలాలుగా మారిపోతున్నాయి. కూరగాయలు, పండ్ల విక్రయాల మార్కెట్లకు ప్రత్యామ్నాయ స్థలం ఉన్నప్పటికీ రోడ్డు పక్కన విక్రయాలను చేయడంతో కాలనీలు, బస్తిలు, రహదారులు తేడా లేకుండా ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. వ్యాపారులకు వినియోగదారులకు మద్య సమన్వయంతో రైతులు నేరుగా తమ వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకుంటే అది రైతులకు, విక్రయధారులకు మద్య దళారుల ప్రమేయం తగ్గి నేరుగా రైతులకు లబ్ది చేకూరుతుంది.



దీనికి నగరంలోని పలుప్రాంతాలలో ఏర్పాటు చేసిన రైతుబజార్లే నిదర్శనం. కాని ప్రస్తుతం రైతుబజార్లన్ని దళారుల హస్తగతమై రైతులకు చోటు లేని విధంగా మారిపోగా కాలనీలలో నిర్వహించే మార్కెట్ల వల్ల నేరుగా రైతులకు లబ్ది చేకూరుతుందంటే సంతోషించాల్సిన విషయం. కాని మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు ఈ మార్కెట్ల నిర్వహణ పద్దతి సక్రమమైన విధంగా లేకపోవడంతో పలు ఇబ్బందులను కారణమవుచున్నాయి. నగరంలో చాలా వరకు కూరగాయలు, పండ్ల వ్యాపారులు ప్రధాన రహదారులను, ఫుట్‌పాత్ లను ఆక్రమించి సరుకులు విక్రయిస్తుండటంతో పాదచారుల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా వాహణాల డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తు ద్వచక్ర వాహనాలు, ఆటో రిక్షాలు, కార్లను అడ్డగోలుగా పార్కింగ్ చేయడం వల్ల సమస్య మరింత జఠిలమవుతుంది. వీధి మార్కెట్ల నిర్వాహణ ఉద్ధేశం మంచిదైనప్పటికి నిర్వహణ లోపం వల్ల ఉద్దేశ్యం పూర్తిగా నీరుగారి పోతుంది. వారాంతపు వీది మార్కెట్లను రోడ్లపై కాకుండా రైతులకు వినియోగదారులకు సౌకర్యవంతంగా ఉండే స్థలంలో నిర్వహించి రోడ్లపై రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

## కలుషిత ఆహారం తిని ఇద్దరు కార్మికులు మృతి



**పెద్దపల్లి(ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలోని గౌరెడ్డి పేటలోశనివారం విషాదం నెలకొంది. కలుషిత ఆహారం తిని ఇద్దరు కూలీలు మృతి చెందారు. మరో 17 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.వారి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో, చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలిం చారు. చికిత్స పొందుతున్న వారిలో నలుగురు కూలీల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. బాధితులంతా ఇటుక బట్టీల్లో పని చేస్తున్న కార్మికులు. కూలీలకు మెరుగైన వైద్యం అందిం చాలని వైద్యులను అధికారులు ఆదేశించారు.

## ప్రభుత్వ హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీదే

**- తెలంగాణ ఉద్యమంలో కార్మికులదే రీలక పాత్ర**
**- కొత్తగా వంద బస్సులను ప్రారంభించిన సిఎం రేవంత్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) :** ప్రభుత్వ హామీని తొలిసారి అమలు చేసింది ఆర్టీసీ కార్మికులేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. టీఎస్ ఆర్టీసీ కొత్తగా అందుబాటులోకి తెచ్చిన 100 ఆర్టీసీ బస్సులను శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో సీఎం ప్రారంభించారు. ఎన్టీఆర్ మార్గ్‌లో 100 కొత్త బస్సులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కలతో కలిసి రేవంత్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. 'కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇప్పుడు కొత్త బస్సులు ప్రారంభించుకుంటున్నాం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ... తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులది కీలక పాత్ర అని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడితే తమ సమస్యలు పరిష్కారమవుతాయని వారు ఆశించారు.. కానీ, అలా జరగలేదు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేసిన ఆందోళనలో 36 మంది చనిపోయారు. సమ్మెకు దిగారని ఆర్టీసీ కార్మిక సంఘాలను నాటి సీఎం రద్దు చేశారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. గత ప్రభుత్వం రూ.2.97లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టింది. కానీ, మేం వాస్తవ లెక్కలతో బడ్జెట్ రూపొందించాం. గతేడాది కంటే రూ.15వేల కోట్లు తక్కువతో బడ్జెట్ ప్రవేశపెట్టాం'అని సీఎం తెలిపారు.కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ పాత్ర ఎవరు మర్చిపోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఆర్టీసీ కార్మికులు ముందుండి నడిపించారని గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడితే సమస్యలు పరిష్క రిస్తారని ఆర్టీసీ కార్మికులు అనుకున్నారు కానీ పరిష్కారం కాలేదు. గత ప్రభుత్వం మిమ్మల్ని విస్మరించింది. ఎంతో మంది ఆర్టీసి కార్మికులు ప్రాణ త్యాగం చేశారు. అయినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. గత ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి మీ కృషి ఎంతో ఉంది. మహాలక్ష్మి స్కీమ్‌ను మేనిఫెస్టోలో పెట్టాం. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఈ పథకం అమలు చేశాం. 15 కోట్ల 27 లక్షల మంది మహిళలు ఆర్టీసి లో ఉచితంగా ప్రయాణం చేశారని అన్నారు.

## బోయిన్ పల్లి మార్కెట్లో

# హెూల్ సెల్స్‌కి పాతర, రిటైల్‌కి జాతర

### బోయిన్ పల్లి మార్కెట్లో ఆకు కూరలతో ట్రైడర్స్ పరిషాన్.?

- కూరగాయల మార్కెట్లో ఆకు కూరల పంచాయతీ ఎంటీ.?
- తక్ పట్టి లేకపాయినా ఎదేచ్చగా వ్యాపారం
- గత ఏడు ఏళ్లుగా ఈ దందా, అప్పటి అధికారి అత్యుత్సాహమే
- ఇప్పుడు పాపం కొండంతైంది, ట్రైడర్స్‌కి శాపంగా మారింది
- యార్డులో లైసెన్స్ లేని వ్యక్తులు అడ్డాలు చూపిస్తూ, అడ్డంగా దోచుకుంటున్నారు
- హెూల్ సెల్స్ అంటూ రిటైల్ 10 రూపాయలు నుంచి విక్రయం.
- పెద్దల పేరుతో కిరాయి వసూళ్లు చేస్తుంది ఎవరు.?
- తాడు బొంగరం లేనోడు కూడా నేనున్నాను అని భరోసా






**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** డాక్టర్.బి.ఆర్.అంబెద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో ఆకు కూరలు లీలలు అంతా ఇంతా కాదయా.అసలు యార్డులో ఏమి అమ్మాలి ఏమి అమ్మ కూడదు అన్న విషయం కూడా తెలియకుండా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారంటేయార్డులో పరిస్థితి ఏవిధంగా ఉందో ఆలోచిస్తే ఇట్టే అర్థమవుతుంది. సాధారణంగా మార్కెట్లో సిబ్బంది, సూపర్వైజర్లు రౌండింగ్లో ఉంటారు. నూటికి డెబ్బై శాతం కూరగాయల వ్యాపారం జరుగుతుంటే, మరో వైపు ఆకు కూరలు దందా జోరుగా కొనసాగుతోంది దీనికి ఎవరు బాధ్యులు.ఈ అక్రమ దందాలను ఎవరు పెట్టిపొషిస్తున్నారు.మరి కొందరు అయితే ప్రముఖుల పేర్లు వాడుతూ పలువురికి కృత్రిమ ఇబ్బందులు సృష్టిస్తున్నారు."వీరికైతే తాడు బొంగరం లేకున్నా మార్కెట్ సంబంధం లేని వారి పక్షాన నిలబడి జాగాలు చూపిస్తూ అందినకాడికి వసూళ్లు చేస్తుంటే సిబ్బంది నిమ్మకు నిరెత్తకుండా వ్యవహరించడం, యార్డు కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లకుండా ఉండడం పలు అనుమానాలకు తావు తీస్తుంది.గత కొంతకాలం బోయిన్ పల్లి మార్కెట్లో కూరగాయల కమిషన్ ఏజెంట్లకు ఎక్కడ పడితే అక్కడే స్టాల్స్ పెట్టి ఇష్టానుసారంగా ఆకు కూరలు వ్యాపారం నిర్వహిస్తుండడంతో ట్రైడర్స్కి తల నొప్పిగా మారింది.అసలు 1966 వ్యవసాయ చట్టం ప్రకారం ఏ యార్డు దేనికి కేటాయిస్తే ఆ వ్యాపారమే కొనసాగించాలి, అంతేగానీ కూరగాయల మార్కెట్లో కూరగాయలు అమ్మాలి, అలాని ఆకు కూరలు లేదా పండ్లు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం అధికారులకు ఎంతైనా ఉంది. కానీ గతంలో "ఆదర్శ రైతు" పేరును వాడుకుంటూ బుచీగ చూపించి జేబులు నింపు కుంటున్నారు బోయిన్ పల్లి మార్కెట్లో కొంతమంది మేధావులు.ఇక యార్డు పరిస్థితి ఇలా ఉంటే మార్కెట్ బయట పరిస్థితి మరి దారుణంగా ఉంది.రహదారికి ఇరువైపులా రోడ్డు కబ్జా చేసి క్రయవిక్రయాలు చేస్తూ వాహన దారులకు చుక్కలు చూపిస్తూ, పాదచారులకు నరకయాతనను ప్రత్యక్షంగా చూపిస్తున్న పలువురు బినామీలు.గత నెలలో ఓ మహిళ సుచిత్ర నుంచి నేరేడు మెట్ వైపు వెల్తుండగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ ముందు "ఆకు కూరలు కొనుగోలు చేస్తూ ట్రాఫిక్ జాం కారణం అవ్వడమే కాకుండా మహిళ రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు. ఇలా బోయిన్ పల్లి మార్కెట్ కి ఆకు కూరలు వ్యాపారస్థులు ఓ మణిహారంగా మారి సమస్యలకు సంబంధితులు అవుతున్నారు.దయ చేసి ఇప్పటికైనా మార్కెట్ అధికారులు ఆకు కూరలు వల్ల యార్డుకు చెడ్డపేరుతో పాటు సమస్యలకు చిరునామాగా నిలిచింది.మార్కెట్లో కొంతమంది కమిషన్ ఏజెంట్ల కక్కుర్తికి ఇలాంటి ఇబ్బందులు పునరావృతం అవుతున్నాయి అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అలాంటి ట్రైడర్స్ లైసెన్స్ ని రద్దు చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా యార్డు ఉన్నత శ్రేణి అధికారి యుద్ధప్రాతిపదికన మార్కెట్లో ఆకు కూరలు విక్రయాలపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటే కానీ సమస్య సద్దుమణగదు. రిటైల్ కూరగాయల కమిటీ ఆవేదన: బోయిన్ పల్లి మార్కెట్ ఆనుకొని గత పదేళ్లుగా ఆకు కూరలు వ్యాపారం నిర్వహిస్తూ ఉపాధి పొందుతున్నారు.గత కొంతకాలంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో కూరగాయలుతో పాటు ఆకు కూరలు కూడా విక్రయాలు జోరుగాసాగుతోంది. బక్కచిక్కిన మా బతుకులు పై నీళ్ళు చల్లుతున్నరని యార్డు అధికారులను నిలదీసిన బోయిన్ పల్లి రిటైల్ కూరగాయల మార్కెట్ అసోసియేషన్ ఛైర్మన్ మక్కల సత్యనారాయణ.ఇదే సాంప్రదాయం కొనసాగుతే ఆందోళన చేస్తామన్నమని గతంలో హెచ్చరించారు.దీంతో దిగి వచ్చిన కమిటీ ఛైర్ పర్సన్ రాగిరి హరికి చొరవతో గొడవ సద్దుమణిగింది.

ఈ మధ్యనే మరికొందరు మార్కెట్ కు సంబంధం లేని కొందరు ఆకు కూరల వ్యాపారం నిర్వహించడమే కాకుండా రౌడీయిజం,గుండాయిజంతో బల్వతంగా మార్కెట్ బయట స్టాల్స్ పెట్టి ఇష్టానుసారంగా క్రయవిక్రయాలు చేస్తూ వాహన దారులకు ఇబ్బందులు సృష్టిస్తు, ట్రాఫిక్ జాం కి కారణం అవ్వడమే కాకుండా రిటైల్ మార్కెట్లో వ్యాపారస్థుల కడుపు కొడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నత శ్రేణి అధికారి చొరవ తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నమని బోయిన్ పల్లి రిటైల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షుడు మక్కల సత్యనారాయణ పేర్కొన్నారు.

## మొదలైన బండియాత్ర కొండగట్టులో పూజలు



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్):** రానున్న లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో అర్చనలు పూర్తయ్యాక మెడిపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభించనున్నారు. ఎంపీగా బాధ్యతలు స్వీకరించాక నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ ఆయన యాత్ర సాగనుంది. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. గ్రామాలకు గత బీఆర్ఎస్ సర్కార్ నయా పైసా ఇవ్వలేదని, కేంద్రం ఇచ్చిన నిధుల ద్వారే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాలను అందంగా తీర్చిదిద్దిన సర్పంచిలను బీఆర్ఎస్ రోడ్డున పడేసిందని విమర్శించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588